Regd. No II. 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు 7 నయాపైసలు

ఆరోగ్యమే మహాభాగ్యము
తాము ఇంత బలహీనతతో బాధపడనేలా? సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, శాంతివంతముగా నుండి, ఆనందమయ జీవితమును పొంద దలచినచో, ఫల, పుష్ప రసములతోను, మూలికాసారములతోను తయారైన 'నెర్వొటాల్' ఒక సీసాను వాడండి. సీసా ఖరీదు రు 5-75 మాత్రమే. నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి నొంది వున్నది.
ఇండియన్ మెడిసిన్ హౌస్
ఫోన్: 818 విజయవాడ-2

ఆంధ్రజనత

చల్లని పానీయములకు
అజంతా కూల్ డ్రింక్సు
తాజా పండ్లరసములు మరియు ఐస్ క్రీం, స్పెషల్ సోడా దొరికును. పార్టీలకు కూడా సప్లయి చేయబడును.
రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. ఫోన్: నెం. 7066
ఆబిడ్ రోడ్, హైదరాబాద్ ఫోన్: నెం. 4206

సంపుటి 4 సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం హైదరాబాద్, బుధవారం 1-4-1959 సంచిక 262

కాశ్మీర్‌లో యుద్ధ విరమణ ఒడంబడిక ఉల్లంఘన

తృతీయ పంచవర్ష ప్రణాళిక

రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదనలు 300 కోట్ల వరకు పెరగవచ్చునట

హైదరాబాద్, మార్చి 31

తృతీయ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన అవకాశాలను గురించి, అందులో ఏ ఏ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుందనే విషయాన్ని గురించి శాస్త్రి మంత్రి వర్గం నేడు చర్చించినది.

ప్రణాళికకు సంబంధించిన వివరాలు వివిధ శాఖల స్థాయిలో చర్చింపబడుతున్నాయి. ప్రభుత్వ ప్రతిపాదనలు మరికొన్ని నెలలలో ప్లానింగ్ కమిషన్‌కు అందచేయబడతాయని ప్రస్తుత సూచనలను బట్టి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు సుమారు 300 కోట్ల వరకు ఉండవచ్చునని భావింపబడుతున్నది.

ద్వితీయ ప్రణాళిక వ్యయం 175 కోట్ల రూపాయలుగా నయారు చేయబడినది. అందులో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల క్రింద అధిక మొత్తం వ్యయమైనది.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు తక్కువగా ఉండటం వల్ల, తృతీయ ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వబడగలదని భావింపబడుతున్నది.

ద్వితీయ ప్రణాళికలో చేర్చబడిన నాగార్జునసాగర్, తుంగభద్ర, మంక్‌ఖార్ ప్రాజెక్టులతో పాటు పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు తృతీయప్రణాళికలో అమలు జరుపబడాలని ప్రభుత్వం సంకల్పించటం వల్ల, తృతీయ ప్రణాళికలో కూడా అధిక మొత్తం విద్యుచ్ఛక్తి ఇరిగేషన్‌లకే వినియోగింపబడగలదని భావింపబడుతున్నది.

భారత గస్తీ దళాలపై పాకిస్తాన్ సైనికుల కాల్పులు

ఐక్యరాజ్యసమితి పరిశీలక బృందానికి సమాచారం తెలియజేయబడినదట

జమ్మూ, మార్చి 31

యుద్ధవిరమణ ఒడంబడికను ఉల్లంఘించి పాకిస్తాన్ సైనికదళాలు గత 25, 26 తేదీలలో కాశ్మీర్‌లోయ ప్రాంతంలోని భారత సంరక్షణ గస్తీ దళాలపైన కాల్పులు జరిపినట్టు నేడిక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఐక్యరాజ్యసమితి పరిశీలక దళానికి గనులను, నెం. 303 రైఫిల్సును ప్రయోగించి ఉల్లంఘనను గురించిన వివరాలు గాంచినట్టు భారత సరిహద్దు రక్షక భటులు అందచేయబడినట్టు కూడా పై వార్తలకు లభించిన భాష్యాలవల్ల తెలియవచ్చిందని కూడా పై వార్తలు తెలుపుతున్నాయి.

మార్చి 25 వ తేదీన పాకిస్తానీ దళాలు అరగంటసేపు నిర్విరామంగా కాల్పులు జరిపినాయి.

ఆత్మరక్షణలో భారత గస్తీదళాలు తిరుగు కాల్పులు జరపవలసి వచ్చినట్టు కూడా పై వార్త తెలుపుతున్నది.

26 వ తేదీన పాకిస్తానీ సైనిక దళాలు భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చి, "స్టెన్ గన్" లతోను, "రైఫిల్స్"తోను భారత గస్తీదళాలపైన తీవ్రంగా కాల్పులు జరిపి, చేతి బాంబులను కూడా ప్రయోగించినట్టు తెలుస్తున్నాయి.

ఆరోజున మాత్రం భారతీయ దళాలు తిరుగు కాల్పులు జరపలేదు.

25 వ తేదీ రాత్రి పూంచ్ ప్రాంతంలో టెలిఫోన్ తీగెలు తెంపివేయబడినట్టు కనుగొనబడినదని, 26వ తేదీ ఉదయాన భారత భూభాగంలోని "స్టెన్ మెన్" 20 గజాల దైరు అపహరింపబడినట్టు తేలుకున్నారని కూడా పై వార్త తెలుపుతున్నది.

26 వ తేదీన పాకిస్తానీ సైనికులు "స్టెన్ గన్" లతోను, "రైఫిల్స్"తోను భారత గస్తీదళాలపైన తీవ్రంగా కాల్పులు జరిపి, చేతి బాంబులను కూడా ప్రయోగించినట్టు తెలుస్తున్నాయి.

పాకిస్తానీ దాడిదారులు 2 ఎం. ఎం

బాంబుతో సహా పాకిస్తాన్ పౌరుని అరెస్టు

జమ్మూ, మార్చి 31

పూంచ్ పట్టణం గేటువద్ద ఒక బాంబును పాతిపెడుతున్న ఒక పాకిస్తానీ గ్రామస్థుడు పట్టబడినట్టు నేడిక్కడికి చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

పై విషయమయి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారని కూడా ఆ వార్తలో ఉన్నది.

ఇరాక్, అరబ్ రిపబ్లిక్ సంబంధాలు

వాగుపరచటానికి అరబ్ లీగ్ కృషి

కైరో, మార్చి 30

ఏప్రిల్ 2 వ తేదీ నాడు జరుగనున్న అరబ్ లీగ్ విదేశాంగమంత్రులసమావేశంలో పాల్గొన టానికి రావలసినదిగా తాము పంపిన ఆహ్వానానికి వెంటనే ఏదో ఒక సమాధాన మివ్వాలని లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ హస్సానా ఇరాక్ విదేశాంగ మంత్రికి నేడొక కేబుల్ పంపారు.

ఈ సమావేశం నేడే జరగవలసినది. కాని లీగ్ ఆహ్వానానికి సమాధాన మివ్వటానికి ఇరాక్‌కు కొంత గడువు ఇవ్వాలనే ఉద్దేశంతో ఏప్రిల్ 2 నాటికి వాయిదా వేయబడినది.

ఇక్కడ రాజకీయ పరిశీలకులు ఇరాక్ ఈ సమావేశంలో పాల్గొనదని భావిస్తున్నారు. అలాటప్పుడు సమావేశం జరగక పోవచ్చునని కూడా వారు భావిస్తున్నారు.

రాష్ట్ర సోషలిస్టుపార్టీ అధ్యక్షుడుగా శ్రీ బి. రత్నసభాపతి ఎన్నిక

హైదరాబాద్, మార్చి 31

రాష్ట్ర సోషలిస్ట్‌పార్టీ అధ్యక్షుడుగా నేడు శ్రీ బి. రత్నసభాపతి ఎన్నికైనారు. నిన్న ముగిసిన ఆంధ్ర ప్రదేశ్ సోషలిస్టు పార్టీ తృతీయ మహాసభలలో ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా శ్రీ బి సత్యనారాయణమూర్తి ఎన్నికైనారు 19 మంది సభ్యులతో కార్యవర్గం కూడా ఎన్నుకోబడినది.

నల్గురు ఇరాకీ అధికారుల ఉరి

బాగ్దాద్, మార్చి 30

మోసుల్ తిరుగుబాటులో పాల్గొన్న నేరానికి ఇరాకీ వైమానిక దళాధికారులు నల్గురు నేడు ఉరితీయబడినారు.

మంత్రి వర్గ శాఖల కేటాయింపులు

(ఆంధ్రజనత విలేఖరి)

హైదరాబాద్, మార్చి 31

ఇటీవలి వరకు స్వర్గీయ శ్రీ కళా వెంకటరావుగారు నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖలు ఇప్పుడు హోం మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, స్థానిక పరిపాలనా మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారలకు అప్పగించబడినవి. శ్రీ రంగారెడ్డిగారు రెవిన్యూ, రిజిస్ట్రేషన్ వ్యవహారాలను, శ్రీ సంజీవయ్య ఎక్సైజ్ వ్యవహారాలను చూసుకొంటారు.

శ్రీ వి. బి రాజుగారు నిర్వహిస్తూ వచ్చిన ప్లానింగ్, సమాచార శాఖలు ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, విద్యా మంత్రి శ్రీ ఎన్. బి. పి. పట్టాభి రామారావు గారలకు అప్పగించబడినవి. శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్లానింగ్ శాఖను, శ్రీ పట్టాభి రామారావు సమాచార శాఖను నిర్వహిస్తారు.

రాష్ట్ర మంత్రివర్గం ఈరోజున సమావేశమైనప్పుడు ఈ మంత్రివర్గ శాఖల కేటాయింపు జరిగినది.

ఈ ఏర్పాటు శాశ్వతమైనదేనని, కొత్త మంత్రుల నియామకం జరిగే వరకు మాత్రమే అమలులో ఉంటుందని తెలుస్తున్నది.

ముడి సరుకుల దిగుమతికి దీర్ఘకాలిక లైసెన్సులు

వచ్చే ఆరునెలల వరకు భారత ప్రభుత్వ దిగుమతి విధానం ప్రకటన

మందులు, నూలు వస్త్రాలు, విద్యుచ్ఛక్తి సామగ్రి కోటాలు తగ్గింపు

న్యూఢిల్లీ, మార్చి 31

పరిశ్రమలలో ఉపయోగింపబడే ముడి సరుకుల దీర్ఘకాలిక దిగుమతులకు సంబంధించిన లైసెన్సులను మంజూరు చేయటం [9 నుంచి 12 నెలల వరకు] అన్నది, ఏప్రిల్—సెప్టెంబర్ మాసాల మధ్య కాలంలో అమలు జరుపబడే దిగుమతి విధానంలో ప్రత్యేక విషయంగా భావింపబడుతున్నవి.

దీనివల్ల పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలు తమ ఉత్పత్తి పథకాలను ముందుగానే తయారు చేసుకోనటానికి, అవసరమయిన ముడి పదార్థాలను లాభదాయకమయిన ధరలకు కొనుక్కోటానికి అవకాశం లభిస్తుంది.

కాల కాలంనుంచి దిగుమతి వ్యాపారంలో ఉన్న వారికి, "ఆస్ బెస్టాస్ ప్యాకింగ్," ఒక హార్సు పవర్‌కు తక్కువ అయిన మోటార్లు, మోటారు కర్మాగారాలలో పాడబడే పనిముట్లు "హైడ్రో సల్ఫైట్ ఆఫ్ సోడా" గమ్ అరబిక్ అద్దకం, తోళ్ళు, కార్కులు మున్నగు పరిశ్రమలకు కావలసిన పదార్థాలు, స్టీలింగ్ పౌడర్, సైన్సు, గణిత శాస్త్రానికి సంబంధించి పరికరాలు తెప్పించుకునే కోటాలు పెంచబడినవి.

వినియోగదారులతో పాటు ప్రముఖ దిగుమతి దారులు కూడా కాగితత్తువాగం తెప్పించుకునేటందుకు అనుమతి ఇవ్వబడుతుంది.

47 ఐటంలకు సంబంధించిన బేస్ పీరియడ్ 1957-58 కి కూడా వర్తింపజేయబడినది.

పాదరసం, మోటారు కర్మాగారాల పరికరాలు, "ఎక్సరే" ఫిల్ములు, పైర్లు ట్యూబులు, వ్యవసాయి కావలసిన వినియోగించే ట్రాక్టర్ల విడిభాగాల దిగుమతి చేసుకోనటానికే పై బేసిక్ పీరియడ్ విస్తరింపచేయబడినది.

సుర్మా కడ్డీలు, తోలు బెల్టులు, కొన్ని ఎలెక్ట్రిక్ సామానులు, నూల

(మిగతా 4వ పేజీలో)

దేశంలో అణు రియాక్టర్లు

ముస్సుందు "ఇంకా చాలా" నిర్మించ బడగలవని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 31

దేశంలో ఇకముందు ఇంకా చాలా అణు రియాక్టర్లు నిర్మించ బడగలవని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్ సభలో అన్నారు.

రెండవ అణురియాక్టరునిర్మాణానికి అవసరం ఉన్నదా అని శ్రీ ఉస్మాన్ అలీ ఖాన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రస్తుతం నిర్మించబడుతున్న రెండవ అణు రియాక్టరే గాక ఇంకా చాలా అణు రియాక్టర్లు నిర్మించ బడగలవని ఆయన అన్నారు.

రెండవ అణు రియాక్టరుకు అవసరమైన "భార జలాన్ని" [హెవీవాటర్] విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసి ఉంటుందని, ఇంకా ఇతరత్రా అవసరమైన సరంజామా స్థానికంగానే లభిస్తుందని ఆయన ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మధ్యప్రదేశ్‌లో మత కలహాలు

గత 3 రోజులలోను 80 కత్తిపోటు సంఘటనలు: ఇద్దరి దుర్మరణం

భోపాల్, మార్చి 31

నగరంలో గత 3 రోజులుగా సాగుతున్న మతకలహాల మూలంగా నేటికి 142 మంది గాయపడటం సంభవించినదని, వారిలో ఇద్దరు మరణించారని, ఆ సందర్భంలో అరెస్టు చేయబడి ప్రస్తుతం జైళ్ళలోఉన్న వారి సంఖ్య 650 అని ఉపముఖ్యమంత్రి శ్రీ కిదవాయ్ నేడు విధాన్ సభలో వెల్లడిచేశారు.

నేడు ఉదయం జరిగిన సంఘటనలో ఒకరు మరణించినట్లు, నిన్నటిరోజున రైలు స్టేషన్ వద్ద ముగ్గురు నలుగురు వ్యక్తులను కత్తితో పొడిచిన గూండా నేడు పోలీసుల వశమైనట్టు కూడా శ్రీ దీక్షిత్ తెలియపరిచారు.

నేడు గాయపడిన వారిలో పద ముగ్గురు వైద్యాలయానికి వెళ్ళి తమ గాయాలకు చికిత్స చేయించుకున్నారని, వారిలో ఐదుగురు వైద్యాలయంలోనే ఉండిపోయినారని, ఒకని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని నేడు ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

నగరంలోని వివిధ ప్రాంతాలలోను పైకప్పు, టాంగాలు తగులపెట్టబడుతున్నాయని, దుకాణాలు దోచుకోవటం జరుగుతున్నదని కూడా వార్తలు తెలుపుతున్నాయి.

నేటిఉదయం ఒక ప్రభుత్వోద్యోగి, పైకల్లోలనుగురించి ప్రసంగిస్తూ ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉన్నదనిఅన్నారు.

భోపాల్ నగరంలోనిదుకాణాలన్నీ నేడుకూడా మూసివేయబడి ఉన్నాయి నగరంలో సంచలనమన్నదే లేదు.

పరిసర ప్రాంతాల నుంచి రప్పించబడిన పోలీసు దళాలు నగరంలోని

(మిగతా 4వ పేజీలో)

ఉస్మానియా ప్రో-ఛాన్సెలర్: ముకరమ్‌జా నియామకం

మూడు యూనివర్శిటీలలో ప్రస్తుత వైస్ ఛాన్సెలర్లకు తిరిగి మరో ఐదేళ్ళ పదవి

హైదరాబాద్, మార్చి 31

నిజామ్ మనుమడు ప్రిన్స్ ముకర్రమ్ జా బహాదూర్‌ను 1959 ఏప్రిల్ 1వ తేదీ నుంచి అయిదేళ్ళ వరకు ఉస్మానియా యూనివర్శిటీ ప్రో-ఛాన్సెలర్‌గా నామినేట్ చేసినట్టు యూనివర్శిటీ ఛాన్సెలర్ అయిన రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ నేడు ప్రకటించారు.

యూనివర్శిటీ చార్టర్‌ను రద్దు చేసి దాని స్థానే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన శాసనాన్ని పురస్కరించి దాని ఉస్మానియా యూనివర్శిటీలో కొత్తగా ఈ ప్రో-ఛాన్సెలర్ పదవిని సృష్టించటం జరిగినది.

ఉస్మానియా, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలలోని ప్రస్తుత వైస్ ఛాన్సెలర్లను తిరిగి మరో అయిదేళ్ళపాటు ఆ పదవిలో నియమించినట్లు కూడా గవర్నర్ ప్రకటించారు.

పై మూడు యూనివర్శిటీలకు సంబంధించిన శాసనంలోని కొత్త నియామకపద్ధతుల ప్రకారం ఈ నియామకాలు జరిగినవి. మూడు యూనివర్శిటీలకు గవర్నర్ ఛాన్సెలర్. కొత్తపద్ధతి దాదాపు ఢిల్లీ యూనివర్శిటీ పద్ధతిని అనుసరించి ఉన్నది.

తిరిగి నియమించబడిన వైస్ ఛాన్సెలర్లు: 1 ఉస్మానియా యూనివర్శిటీ—శ్రీ డి. ఎస్. రెడ్డి 2 ఆంధ్రా యూనివర్శిటీ—డాక్టర్ వి.ఎస్. కృష్ణ 3 శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ—శ్రీ ఎస్. గోవిందరాజులు.

ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్‌గా—యూనివర్శిటీ చార్టర్ ప్రకారం—శ్రీ డి ఎస్. రెడ్డి ఒక యేడాది క్రితం నియమించ బడినారు. మిగిలిన ఇద్దరు వైస్ ఛాన్సెలర్‌లు సిండికేట్ ఎన్నుకోవటాన్ని పురస్కరించుకొని ఆ పదవుల్లో ఉంటున్నారు. ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్శిటీలలో ఇంతవరకు అమలులో ఉంటున్న ఈ ఎన్నిక పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక సవరణ శాసనం ద్వారా రద్దు చేసి కొత్త పద్ధతిని ప్రవేశ పెట్టినది.

కొత్త పద్ధతి ప్రకారం గవర్నర్ చే నామినేట్ చేయబడిన ఒక సభ్యుడు, యూనివర్శిటీ సెండికేట్ చే నామినేట్ చేయబడిన ఇద్దరు సభ్యులతో కూడిన సంఘానికి సమర్పించిన మూడు పేర్లలో నుంచి వైస్ ఛాన్సెలర్‌లను తిరిగి నియమించటం జరిగినది.

ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన కమిటీలో వీరు సభ్యులు: డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్, బి. గోపాల్ రెడ్డి, చాకర్ అలీ మిర్జా.

ఆంధ్ర యూనివర్శిటీ కమిటీలో సభ్యులు: హుమాయూన్ కబీర్, బి గోపాలరెడ్డి, డాక్టర్ కె. ఎస్. కృష్ణన్. వెంకటేశ్వరయూనివర్శిటీ కమిటీ సభ్యులు: డాక్టర్ ఎ ఎల్. మొదలియార్, బి గోపాలరెడ్డి డాక్టర్ కె. ఎస్. కృష్ణన్.

వారి వారి పేర్లు: కమిటీల సిఫారుసులు, యూనివర్శిటీ అవసరాలను పరిశీలించి ఈ నియామకాలు చేయటం జరిగిందని రాజ్‌భవన్ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఇరాక్, అరబ్ రిపబ్లిక్ సంబంధాలు

వాగుపరచటానికి అరబ్ లీగ్ కృషి

కైరో, మార్చి 30

ఏప్రిల్ 2 వ తేదీ నాడు జరుగనున్న అరబ్ లీగ్ విదేశాంగమంత్రులసమావేశంలో పాల్గొన టానికి రావలసినదిగా తాము పంపిన ఆహ్వానానికి వెంటనే ఏదో ఒక సమాధాన మివ్వాలని లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ హస్సానా ఇరాక్ విదేశాంగ మంత్రికి నేడొక కేబుల్ పంపారు.

ఈ సమావేశం నేడే జరగవలసినది. కాని లీగ్ ఆహ్వానానికి సమాధాన మివ్వటానికి ఇరాక్‌కు కొంత గడువు ఇవ్వాలనే ఉద్దేశంతో ఏప్రిల్ 2 నాటికి వాయిదా వేయబడినది.

ఇక్కడ రాజకీయ పరిశీలకులు ఇరాక్ ఈ సమావేశంలో పాల్గొనదని భావిస్తున్నారు. అలాటప్పుడు సమావేశం జరగక పోవచ్చునని కూడా వారు భావిస్తున్నారు.

బొంబాయి సరిహద్దు పొడుగునా 3 మైళ్ల ప్రాంతంలో మద్య నిషేధం

రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం

(ఆంధ్రజనత విలేఖరి)

హైదరాబాద్, మార్చి 31

బొంబాయి రాష్ట్రం సరిహద్దు పొడుగునా మూడుమైళ్లదూరపు ప్రాంతంలో మద్య నిషేధం అమలు పరచాలన్న బొంబాయి ప్రభుత్వం విజ్ఞప్తిని రాష్ట్ర మంత్రివర్గం నేడు అంగీకరించినది.

పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలో భాగమైన మరాఠ్వాడా ప్రాంతంలో మద్య నిషేధం అమలు పరచ బడిన ఫలితంగా సరిహద్దుకు సమీప ప్రాంతాలలో ఇలాటి కట్టడిట్టాలు చేయాలని పొరుగు ప్రభుత్వం కోరినది.

రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీ

స్థల పరిశీలనకు త్వరలో కేంద్ర కమిటీ రాక

(ఆంధ్రజనత విలేఖరి)

హైదరాబాద్, మార్చి 31

రాష్ట్రంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనావకాశాలను పరిశీలించటానికిగాను జోక్టర్ కానే కమిటీ ఏప్రిల్ 4 వ తేదీన నగరానికి వస్తున్నది.

కేంద్ర ప్రభుత్వంచేత నియమించబడిన ఈ కమిటీ రామగుండం, కొత్తగూడెం, విజయవాడలలో స్థల పరిశీలన చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నో నాళలుగా కేంద్రాన్ని పదే పదే కోరుతూ ఉండటం జరుగుతుంది కాగా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతవరకు విజయం లభించలేదు. తుదకు రాష్ట్రప్రభుత్వం కానే స్వయంగా అలాటి ఫ్యాక్టరీ స్థాపించ నిర్ణయించి, ప్రైవేట్ ఇన్వెస్టర్లు సహకారాన్ని అర్థించినది. 1959—60 సంవత్సరపు బడ్జెట్‌లో ఇందుకు లాంఛనప్రాయంగా 25 లక్షల రూపాయలు కేటాయించినది కూడా.

విద్యాధికులలో నిరుద్యోగ సమస్య

కేంద్ర ప్రభుత్వపు పథకాన్ని అమలు జరుపవలసినదిగా డి.పి.ఐ.లకు ప్రభుత్వాదేశం

హైదరాబాద్, మార్చి 31

విద్యాధికుల నిరుద్యోగ సమస్యను తొలగించటానికి, ప్రాథమిక విద్యా విధానాన్ని విస్తరింపచేయటానికి కేంద్ర విద్యాశాఖ తయారు చేసిన పథకాన్ని అమలుజరపవలసిందిగా రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టర్‌కు ఆదేశించినది.

పథకాన్ని అమలు జరపటానికి కాగలదని అంచనా వేయబడిన 5,68,900 రూపాయలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలుస్తున్నది.

సేలం జిల్లాలో యురేనియమ్ కొండలు

త్రవ్వకాలు త్వరలో ప్రారంభ మౌతాయట

న్యూఢిల్లీ, మార్చి 31

సేలమ్ జిల్లాలోని సూర్యమలై కొండల ప్రాంతంలో యురేనియమ్ కలిగి ఉన్న కొండలను కనుక్కోవటానికి సంబంధించి త్వరలోనే త్రవ్వకం కార్యక్రమాలు ప్రారంభించ బడతాయని విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ సాదత్ అలీ ఖాన్ నేడు లోక్‌సభలో తెలియ జేశారు.

త్రవ్వకాలు సాగించటం అవసరమేనని ఇంతవరకు సాగించిన పరిశీలనలలో తేలిందనీ, కాబట్టి త్రవ్వకాలు త్వరలోనే ప్రారంభించబడతాయనీ ఆయన అన్నారు.

ఐసెన్‌హోవర్ కూడా కొద్ది రోజులు సెలవు తీసుకోవచ్చునట

వాషింగ్‌టన్, మార్చి 30

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ త్వరలోనే కొద్ది రోజులపాటు సెలవు తీసుకోనవలసని ఒక ప్రతినిధి నేడు తెలిపారు

అయితే అధ్యక్షుని ఆరోగ్యం బాగా లేదన్న అనుమానం మాత్రం నిరాధారమైనదని అధ్యక్షుని ప్రెస్ కార్యదర్శి జేమ్స్ హాగర్టీ ప్రకటించారు. ఆయన కులాసాగా ఉన్నారని, అయితే అధికార బాధ్యతలనుంచి కొంచెం విశ్రాంతి అవసరమని శ్రీ హాగర్టీ అన్నారు

ఇటలీకి మధ్యరకం క్షిపణుల సరఫరా

అమెరికా అంగీకారం

వాషింగ్‌టన్, మార్చి 30

ఇటలీ సేనలకు మధ్యరకం బాలిస్టిక్ మిస్సైల్స్‌ను సరఫరాచేసే విషయంలో అమెరికా, ఇటలీమధ్య తుది ఒడంబడిక కుదిరినదని విదేశాంగ శాఖ నేడు ప్రకటించినది.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, మార్చి 31

ప్రారంభ ధర	36.54
ముగింపు ధర	36.50

రెండు వారాలకు పూర్వమే టిబెట్ స్వాతంత్ర్యాన్ని ప్రకటించినదట

మాజీ ప్రధాని లుఖాంగ్వా కథనం

న్యూఢిల్లీ, మార్చి 31

ఐదు సంవత్సరాలక్రితం చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేసి ఈనెల 12వ తేదీన టిబెట్ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ప్రకటించినట్టు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న మాజీ టిబెట్ ప్రధాని శ్రీ లుఖాంగ్వా నేటి మధ్యాహ్నం ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

టిబెట్ మంత్రివర్గ సభ్యులు, వివిధ శ్రమల ప్రతినిధులు, నాయకులు పై స్వాతంత్ర్య ప్రకటన పత్రంపై సంతకం చేసినట్టు ఆయన వెల్లడించారు.

దలైలామాకూడా దానిపై సంతకం చేశారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, అది తనకు బాగా తెలియదనీ, అయితే వారి సంకల్పంలేకుండా టిబెట్‌లో ఏదీ జరగదని చెప్పవచ్చుననీ ఆయన అన్నారు. స్వాతంత్ర్యం ప్రకటించబడినదంటే కనీసం దానికి దలైలామా అంగీకారం అయినా లభించి ఉండాలనీ ఆయన అన్నారు.

స్వాతంత్ర్య ప్రకటన పత్రాన్ని అందజేయటానికి వెళ్లిన వారిపై చైనీయులు కాల్పులు ప్రారంభించారనీ, ఇదే పోరాటానికి దారి తీసినదనీ ఆయన వెల్లడించారు.

తనకు అందిన సమాచారాన్ని బట్టి దలైలామా పరిపాలన టిబెట్ ప్రజలకు నచ్చదని ఆయన అన్నారు.

మంత్రులంతా దలైలామా వెంటనే

(మిగతా 4వ పేజీలో)

దలైలామాకోసం చైనీయుల వేట

విమానాలు కూడా ఉపయోగింపబడుతున్నవట

కాలింపాంగ్, మార్చి 31

ఇంతవరకు కనపడకుండా ఉన్న దలైలామా ఎక్కడ ఉన్నదీ కనిపెట్టడానికి టిబెట్‌లోని చైనా అధికారులు విమానాలను కూడా ఉపయోగిస్తున్నట్టు ఇక్కడి అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవస్తున్నది.

దలైలామా బృందంలో ఆయన తల్లి సోదరికూడా ఉన్నారనిన వారు మార్చి 19వ తేదీకి ముందుగానే కైలాదినిదాటి లాసాకు 20 మైళ్ళ దూరంలో ఉన్న గోకన్ కనుమ గుండా ప్రయాణం సాగించారని కూడా పై వర్గాలు భావిస్తున్నాయి.

శుభవార్త!
వేసవి రోజులలో ఆదర్శమైన బలవర్ధక పానీయం "నీరా" కై
నీరా షాపు
బాంబే రెస్టారెంట్ ప్రక్కన, ఆబిడ్ రోడ్
సమయం ఉ॥ 6 నుంచి ఉ॥ 10 గంటల వరకు
ఇండ్లకు కూడా సరఫరా చేయబడును. అడ్వాన్సుగా, రు. 10-లను ఆబిడ్ రోడ్‌లోని మా షాపులో చెల్లించి ఆర్డరును బుక్ చేసు కొనండి.
ఇండ్లవద్ద ఇచ్చే పద్ధతిన్ తీసిన ఖరీదు 0-12-0.
షాపు 31-3-59 వరకే ఉంటుంది.

విశ్వావసు నామ సంవత్సరం
బుధవారం, ఏప్రిల్ 1, 1959
ఫాల్గుణ బ॥ అష్టమి
అష్టమి ఉ॥ 8–35
పూ॥ పా॥ మ॥ 2–12
వర్జ్యం లే॥ 9–59 మొ॥ 11–31 వ॥

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం: 4402
మేనేజ్‌మెంట్: 4950

బుధవారం, ఏప్రిల్ 1, 1959

కాశ్మీర్‌కు రాకపోకలు

ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ ప్రకటించిన ప్రకారం ఇండియా, కాశ్మీర్‌ల మధ్య పాస్పోర్టుల పద్ధతి నేటి నుంచి పోవాలి.

కాశ్మీర్ భారతదేశంలో భాగమైనప్పటికీ కొన్ని విషయాలలో దానికి కల్పించబడిన మినహాయింపులు, లేక ప్రత్యేక సదుపాయాల దృష్ట్యా భారతదేశానికి అది ఇంకా దూరంగానే ఉన్నట్టు, లేదా దానికొక ప్రత్యేక వ్యక్తిత్వం ఉన్నదనే అభిప్రాయానికి మనం ఇంకా అలవాటుపడే ఉన్నాం. పాస్పోర్టుల పద్ధతి 1947 లో ప్రవేశపెట్టబడినది. కాశ్మీర్‌పై పాకిస్తాన్ దురాక్రమణ జరపటం, ఆ సందర్భంగా ఏర్పడిన అసాధారణ పరిస్థితుల్లో అది అవసరమైనదే. అయినప్పటికీ దాని మూలంగా ఉభయ ప్రాంతాలమధ్య అడ్డుగోడ కాకపోయినా ఒక విధమైన ఎరమరిక సృష్టించబడటం జరిగినది.

నిజానికి పాస్పోర్టుల పద్ధతిలో మరీ అంత వ్యత్యాసం ఏమీ లేదు. సైనిక చర్యల – సమయంలో భారత ప్రభుత్వం ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో కూడా ప్రయాణ నిర్బంధాలు విధించటం జరిగినది. ఒక విధంగా ఇచ్చుమించు రెండూ ఒకటే. అయినప్పటికీ విచిత్రమైన కొన్ని పరిస్థితులను పురస్కరించుకొని శాంత ప్రజలు దీన్ని (పాస్పోర్టుల పద్ధతిని) లేనిపోని తలనొప్పిగా భావించటం ప్రారంభించారు. ఇది తొలగిపోవటం మంచిదే. ఏప్రిల్ 1 వ తేదీనుంచి దీన్ని రద్దు చేయటానికి నిర్ణయించుకోవటం ఎంతైనా ముదావహం.

కాకపోతే విదేశీయుల ప్రవేశానికి సంబంధించినంత వరకు విషయం ఇంకా స్పష్టం కాలేదు. కాశ్మీర్ ప్రధాని ప్రకటించిన ప్రకారం విదేశీయుల రాక పోకలు దేశంలో ఇతర ప్రాంతాలలో అమలులో ఉన్న పాస్ పోర్టుల పద్ధతి ప్రకారం క్రమబద్ధం చేయబడేటట్టు తెలుస్తున్నది. అంటే స్పెషల్ పర్మిట్లు లేకుండా విదేశీయులు కూడా కాశ్మీర్‌లోకి స్వేచ్ఛగా రాకపోకలు సాగించటానికి అవకాశం ఇవ్వబడుతుందని దీని అర్థమా? కాశ్మీర్ విషయానికి సంబంధించిన విచిత్ర పరిస్థితులు ఇంకా పూర్తిగా అంతరించలేదు కనుక, విదేశీయుల రాకపోకల వ్యవహారంలో జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం చేసుకోవటం అవసరం.

లాసాలో ప్రశాంతత

నెలకొన్నట్టు వార్త

హాంగ్ కాంగ్, మార్చి 30

టిబెట్ రాజధాని లాసాలో క్రమంగా ప్రశాంతత నెలకొంటున్నదని పెకింగ్ నుంచి నవచైనా వార్తా సంస్థ పంపిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

దుకాణాలు తిరిగి తెరవబడినాయని, లాసా పొలిమేరలలో కర్ఫ్యులు తిరిగి తమ తమ పొలాలలో పని ప్రారంభించారని ఆ వార్తలు తెల్పుతున్నాయి తిరుగుబాటు కారణంగా వ్యవసాయానికి ఆటంకం ఏర్పడినది.

తిరుగుబాటు దారులు ధ్వంసం చేసిన ఎలెక్ట్రిక్ కేబుల్స్‌ను లాసా పవర్ ప్లాంట్ ఉద్యోగులు బాగు చేస్తున్నారని కూడా ఆ వార్తలు తెల్పుతున్నాయి.

లాసా కమ్యూనిస్టు పార్టీ స్థానిక కార్యకర్తలకు అవసరమైన సహాయాన్ని అందజేస్తున్నదని నవ చైనా వార్తా సంస్థ లాసా నుంచి పంపిన వార్తలు తెల్పుతున్నాయి. నగరంలోని ప్రజల వారికి విరాళాలు కూడా ఇవ్వబడతాయట.

తిరుగుబాటును గురించి స్థానిక రేడియో ప్రకటనలను కూడా ప్రసారం చేస్తున్నది, టిబెట్ స్థానిక ప్రభుత్వాన్ని రద్దు చేస్తూ చైనా ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను, తిరుగుబాటును అణచి వేయటానికి గైకొనబడిన చర్యలను, టిబెట్‌లో సైనిక పరిపాలనను నెలకొల్పుతూ జారీచేసిన ఉత్తర్వులను పంచన్ లామా బలపరుస్తున్నట్టు చూపబడింది.

టిబెట్‌కు శాంతియుతంగా విమోచనం కల్గించాలన్న ఒడంబడికను అమలు పరచటానికి కేంద్ర ప్రజా ప్రభుత్వం టిబెట్‌కు చెందిన దేశ భక్తులు చేస్తున్న ప్రయత్నాలను అభివృద్ధి నిరోధకులు ఎప్పటి కప్పుడు ఏదో ఆటంకాలు కల్పిస్తున్నారని కూడా పంచన్ లామా అన్నట్టు ఆ టెలిగ్రామ్‌లో ఉన్నది.

గత మార్చి 10 వ తేదీ నుంచి వారు (తిరుగుబాటు దారులు) దలైలామాను నిర్బంధంలో ఉంచారని, పెక్కు మంది దేశభక్తులను, అభివృద్ధికాములను హత మార్చారని, టిబెట్ కార్మికులను నానా ఇబ్బందులపాలు చేశారని, దేశానికి, ప్రజలకు బహిరంగంగా ద్రోహం చేయటానికి పూనుకొన్నారని, తిరుగుబాటుదారులకు, చాంగ్ కై షేక్ కుమధ్య ఏదో రహస్య ఒప్పందం ఉన్నదనికూడా ఆయన అన్నట్టు ఆ టెలిగ్రామ్ తెల్పుతున్నది.

దలైలామా పరిస్థితిపట్ల ఆ టెలిగ్రామ్‌లో పంచన్ లామా తానుభూతిని, ఆందోళనను ప్రకటించారు. త్వరలోనే ఆయన వారి [తిరుగుబాటుదారుల] బారి నుండి బయటపడుతారన్న ఆశా భావాన్ని ప్రకటించారు.

దలైలామా నిర్బంధంలో ఉన్న సమయంలో సన్నాహక సంఘానికి అధ్యక్షత వహించాలని జారీ చేయబడిన ఉత్తర్వును అంగీకరిస్తున్నట్టు కూడా ఆయన తెలిపారు.

ఢిల్లీలో జనసంఘం నిరసన ప్రదర్శనలు

చైనా రాయబార కార్యాలయం ముందు

న్యూఢిల్లీ, మార్చి 30

టిబెట్ స్వయంపరిపాలనాధికారాన్ని చైనా అతిక్రమించి నందుకు నిరసనగా భారతీయ జనసంఘంసభ్యులు నాలుగువందలమంది నేడు ఇక్కడ చైనా రాయబార కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

"టిబెట్ స్వాతంత్ర్యం వర్ధిల్లాలి" "చైనా సామ్రాజ్యవాదం నశించాలి" అన్న నినాదాలతో ప్రదర్శకులు దీక్షిత్ ముందు నగర వీధులలో ఊరేగింపు జరిపారు.

ఒరిస్సాలో భూ సంస్కరణలు

23 "ప్రామాణిక ఎకరాలు" గరిష్ఠపరిమితిగా నిర్ణయం

భువనేశ్వర్, మార్చి 30

ఒరిస్సా ప్రభుత్వం 23 "ప్రామాణిక ఎకరాల" నుభవిష్యత్ కమతాలకు గరిష్ఠ పరిమితిగా నిర్ణయించాలని తన పెట్టినది ఈ ప్రతిపాదన రాష్ట్ర రెవెన్యూ మంత్రి నేడు శాసన సభలో ప్రవేశపెట్టిన భూసంస్కరణల బిల్లులో ఉన్నది "ప్రామాణిక ఎకరము అంటే అన్ని ఋతువులలోను నీటి సరఫరా సౌకర్యం కల ఒక ఎకరం భూమి లేదా యుక్త కాలంలో నీటి సౌకర్యం కల ఎకరం మున్నర భూమి లేదా వర్షంద్వారా తప్ప ఇతర విధాల నీటి సరఫరా సౌకర్యాలులేని రెండెకరాల భూమి లేదా మూడెకరాల మెట్టభూమి" అని బిల్లులో నిర్వచించబడింది.

మిగులుభూమిని భూస్వామి రైతుకు లేదా కౌలుదారుకు ఇచ్చివేయాలి భూ సంస్కరణలను అమలుపరచటానికి ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమిస్తుంది.

కుటుంబ కమతాన్ని బట్టి భూమి గరిష్ఠ పరిమితి

రాష్ట్ర సోషలిస్టు పార్టీ వార్షిక సభ తీర్మానం

హైదరాబాద్, మార్చి 30

భూ సంస్కరణల విషయంపై ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టీ వార్షిక సమావేశంలో కుటుంబ కమతాన్ని బట్టి భూమి పరిమితిని నిర్ణయించాలని తీర్మానించబడినది. తీర్మానంలో ఇంకా ఈ క్రింది సూచనలు చేయబడ్డాయి:

(1) కుటుంబ కమతాన్ని స్పష్టంగా నిర్వచించడం, 2. వ్యవసాయ కార్మికులకు వ్యావసాయోచితమైన వేతన నిర్ణయం 3. భూమిలేని వ్యవసాయ కూలీలకు బంజర్లను, ప్రభుత్వ పోరంబోకు భూములను పంచటం 4. భూస్వామికీ, కౌలు దారుకీ మధ్య "ఒకటి రెండు నిష్పత్తి" లో ఫలసాయాన్ని పంచటం 5. భూసైన్య నిర్మాణం. సమావేశంలో దేశ రాజకీయ పరిస్థితి, ట్రేడ్ యూనియన్, నిజాం, భాషా సమస్య, ఎన్. జి. ఓలు, కార్మికులవేతనాలు మొదలైన విషయాలపై కూడా తీర్మానాలు చేయబడ్డాయి. రాజకీయ తీర్మానంలో ఇటీవల తల్లి సంస్థ నుంచి చీలిపోయిన కొందరు సోషలిస్టు సభ్యులను గూర్చి ప్రస్తావించి సిద్ధాంతాలకు సంబంధించిన విభేదాల వల్ల గాక కేవలం వ్యక్తిగత వ్యామోహాల కొద్దీ పార్టీ నుంచి వారు వెళ్ళిపోయారని తీర్మానించినది.

రెండు రోజుల పాటు జరిగిన వార్షిక సభ నిన్న సాయంత్రంతో ముగిసినది. శాసన సభ్యుడు శ్రీ రత్న సభాపతి అధ్యక్షత వహించారు. సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ మధులిమాయే సభను ప్రారంభించారు. 120మంది ప్రతినిధులు, 20 మంది సౌహార్ద ప్రతినిధులు హాజరైనారు.

ఎస్.జి.ఓ. లకు సంబంధించిన తీర్మానంలో వారి కోర్కెల పట్ల సానుభూతి ప్రకటించబడినది. ట్రేడ్ యూనియన్‌లకు సంబంధించిన తీర్మానంలో మొత్తం అన్నిటికీ కలిపి ఒకే ఒక ఫెడరేషన్ –సమాఖ్యలో జేరే వాటికి రాజకీయ సంబంధాల విషయంలో పూర్తి స్వాతంత్ర్యం ఉండేట్టు–ఏర్పడేట్టు సోషలిస్టులు కృషి చేయాలని కోరబడినది.

రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

శాసన సభ్యుల సంఘాన్ని నియమించే యోచన

హైదరాబాద్, మార్చి 29

కేంద్ర ప్రభుత్వం నియమించిన పార్లమెంటు సభ్యుల పరిశీలక సంఘం వలనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ్యుల పరిశీలక సంఘాన్నొకదానిని స్థాపించాలని రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నిర్ణయించినది

ఏప్రిల్ 7 వ తేదీనుంచి వారం రోజులపాటు ఉభయ శాసన సభలలోని కాంగ్రెస్ సభ్యులంతా పదయాత్రలు జరపాలని తీర్మానించ బడినది.

1959–60 సంవత్సరానికి లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గాన్ని నియమించటానికి ముఖ్యమంత్రికి అధికార మివ్వబడింది.

శ్రీ కళా వెంకటరావుగారి మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ ఒక తీర్మానం ఆమోదించబడింది.

కళాకారులకు సంగీత నాటక ఎకాడెమీ బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 30

సంగీత, నృత్య, నాటక, చలన చిత్ర రంగాలలో విశేష ప్రతిభను ప్రదర్శించిన కళాకారులకు ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడు సంగీత నాటక ఎకాడెమీ బహుమతులు నందించిపెట్టారు.

బహుమతులు పొందిన వారిపేర్లు ఈ విధంగా ఉన్నాయి: జహాంగీర్ ఖాన్: తబలావాద్యగాడు, కృష్ణారావు శంకర్ పండిట్: హిందుస్తాన్ గాయకుడు, కుంభకోణం రామాణిక్యం పిళ్ళై: కర్ణాటక ఫిడేల్ వాద్యగాడు, జి.ఎన్. బాలసుబ్రహ్మణ్యం: కర్ణాటక గాయకుడు, సుక్కర్ ప్రసాద్: కథక్ నృత్యం. మైలాపూర్ గౌరి అమ్మ భరతనాట్యం, పమ్మల్ సంబంధ మొదలియార్: తమిళ స్టేజినటుడు, రచయిత, సోభుమిత్ర: బెంగాలి స్టేజి నటుడు, అశోక్‌కుమార్ గంగోలి: సినీ నటుడు, సత్యజిత్ రాయ్: సినీడైరెక్టర్.

మైలాపూర్ గౌరి అమ్మ, సంబంధ మొదలియార్ సమావేశానికి హాజరు కాలేదు.

సంగీత కారులకు శాలువ, బంగారు పతకము, సన్నదు, నర్తకులకు అంగ వస్త్రం, బంగారు నెక్లెస్, సన్నదు, ఇతరులకు అంగ వస్త్రం, కమలం అచ్చొత్తించిన బంగారు రేకులు సన్నదు ఇవ్వబడినవి.

సైనిక ఒడంబడిక వ్యతిరేక దినోత్సవం

వచ్చే నెలలో జరపటానికి నేషనలిస్టు కాశ్మీర్ ఫ్రంట్ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 29

నేషనలిస్టు కాశ్మీర్ ఫ్రంట్ వచ్చే నెలలో "సైనిక ఒడంబడిక వ్యతిరేక దినోత్సవం" జరపటానికి నిర్ణయించినది.

ఇటీవల అమెరికాతో పాకిస్తాన్ కుదుర్చుకొన్న సైనిక ఒడంబడిక పట్ల అందోళనను వ్రకటిస్తూ ప్రజలు పెద్దఎత్తున సంఖ్యలో ఈ నిరసన ప్రదర్శనలలో పాల్గొనాలని ఫ్రంట్ విజ్ఞప్తి చేసినది. పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న సైనిక సహాయం నిర్బంధంగా చేయబడుతున్నది గనుక అది కేవలం కమ్యూనిస్టు దేశాల దాడి నుంచి తప్పించుకోటానికి మాత్రమే ఉపయోగింపబడుతుందనటానికి హామీ ఏమీ లేదని, ఈ చర్యను భారత ప్రజలు నిరసిస్తున్నారని భారత, ప్రభుత్వం అమెరికాకు స్పష్టంగా తెలియజేయాలని ఫ్రంట్ కోరినది. భారత కాశ్మీర్ సంబంధాలను విడదీయటానికి జరిగే ప్రయత్నాలను ఇండియా సహించదని కూడా అమెరికాకు తెలియజేయాలని ఫ్రంట్ కోరినది. ఈ సైనిక ఒడంబడిక వల్ల భారత దేశానికి కొత్త ప్రమాదం ఏర్పడినది. భారత ప్రజలు ఆ ప్రమాదాన్ని ఎదుర్కోటానికి సిద్ధమేనని ఫ్రంట్ ప్రకటించినది.

చౌక రేడియోలకు లైసెన్స్ ఫీజు తగ్గింపు

ప్రభుత్వం నిర్ణయించినట్టు లోక్‌సభలో శ్రీ కేస్కర్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 30

బీద, మధ్య తరగతి ప్రజలు రేడియోలను విరివిగా కొనుక్కొనేటట్టు చేయటానికి గాను చౌకరకం రేడియోలకు చాలా కొద్ది లైసెన్స్ ఫీజును నిర్ణయించాలని ప్రభుత్వం తలపెట్టినట్టు లోక్ సభలో సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ నేడు ప్రకటించారు.

అంతేకాక ఒకటికి మించి రేడియో సెట్లు కలవారి వద్దనుంచి అదనపు సెట్లకు కూడా పూర్తి లైసెన్స్ ఫీజును వసూలు చేయటానికి బదులు, ఏదో నామ మాత్రమైన ఫీజును మాత్రమే వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు కూడా శ్రీ కేస్కర్ ప్రకటించారు.

తమ శాఖకు సంబంధించిన డిమాండ్లపై చర్చకు సమాధాన మిస్తున్న శ్రీ కేస్కర్, పై రెండు సందర్భాలలో ఎంత ఫీజు వసూలు చేయాలన్న విషయంలో ఇంకా నిర్ణయమేదీ గైకొనబడలేదని అన్నారు. ఈ కన్సెషన్‌లను పురస్కరించుకొని పెక్కుమంది గ్రోతలు ఎ. ఐ. ఆర్. కార్యక్రమాలపైపు ఆకర్షింపబడగలరని ఆయన అన్నారు.

రేషనలిస్టు అసోసియేషన్ స్థాపన

హైదరాబాదు, మార్చి 30

మార్చి 29 వ తేదీన శ్రీ కాళోజి నారాయణరావు (యం. యల్. సి.) గారి అధ్యక్షతన జరిగిన సభలో "సికింద్రాబాద్ – హైదరాబాద్ రేషనలిస్టు అసోసియేషన్" అను పేరుతో ఒక సంఘాన్ని నెలకొల్పడానికి నిర్ణయించడమైనది. సంఘసభ్యులలోను, సామాన్య విద్యావంతులలోను కూడా హేతువాదము, శాస్త్రీయ దృక్పథము పెంపొందించటమే యీసంఘఆశయం ఎటువంటి మూఢ నమ్మకాలు లేకుండా త్రి వ్యక్తి స్వేచ్ఛగా ఆలోచించి, స్వతంత్ర నిర్ణయాలకు రావాలని యీ సంఘం ఆశిస్తున్నది. ఇందుకు అనువైన కార్యక్రమంతో యీ సంఘం కృషి చేస్తుంది. సంఘ నిబంధనలు, ఆశయాలు సభలో చర్చించి ఆమోదించబడిన పిమ్మట యీ క్రిందివారు సంఘ కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు:

శ్రీయుతులు ఆవుల సాంబశివరావు (అడ్వొకేట్)–ప్రెసిడెంట్, నరేంద్ర దత్తు–ఉపాధ్యక్షుడు, ఎ. యల్. నరసింహారావు, యన్. కె. ఆచార్య (అడ్వొకేట్)–కార్యదర్శులు.

సభ్యులు: శ్రీ అశావూర్ రహ్మాన్ యం. యల్. సి., శ్రీ కాళోజి నారాయణరావు యం. యల్. సి., శ్రీ యం. వి. శాస్త్రి యం. యల్. సి., కోదాటి నారాయణరావు, పి. యన్. సంపత్, సురమౌళి, శేషాద్రి (అడ్వకేట్).

ఏప్రిల్ 12 వ తేదీన కార్యనిర్వాహకవర్గం సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది.

హరిశ్చంద్ర ఏక పాత్రాభినయంలో పోటీ

వాల్తేరు, మార్చి 31

యువజన కళా సమితి ఆధ్వర్యమున వాల్తేరు అప్‌లాండ్స్‌లో హరిశ్చంద్ర ఏక పాత్రాభినయం (శ్మశాన ఘట్టం) పోటీలు మే నెల ఆఖరి వారంలో జరుపబడును. ఇందులో విశాఖపట్టణం జిల్లా వారు మాత్రమే పాల్గొనవలయును దరఖాస్తులు మే నెల 5 వ తారీకులోపల పంపవలెను. మిగతా వివరాలకు "కె. శ్రీనివాస్, కార్యదర్శి, యువజన కళాసమితి" వారికి వ్రాసి తెలుసుకొనవలెను.

కొల్పుల విరమణకు మళ్లీ చర్చలు

సిల్చర్ (అస్సాం), మార్చి 30

కాచార్ డిప్యూటీ కమిషనర్ ఏప్రిల్ ఒకటవ తేదీన సిల్హెట్ (తూర్పు పాకిస్తాన్) డిప్యూటీ కమిషనర్‌నుకలిసి ప్రస్తుత సరిహద్దు కాల్పులను విరమింపజేయటానికి కాల్పుల విరమణ ఒడంబడికను కుదుర్చుకోగలరని అధికారికంగా తెలుస్తున్నది.

గత మార్చి 8వ తేదీన కుదుర్చుకొన్న ఒడంబడికను పాకిస్తాన్ ఉల్లంఘించినది.

భారత సరిహద్దు గ్రామాలను అక్రమంగా పాకిస్తాన్ ఆక్రమించుకొన్న సంఘటనల గురించి కూడా ఆయన చర్చలు జరుపుతారట.

బియ్యం మిల్లుల పరిశ్రమ (ఖాయిదా) చట్టం

న్యూఢిల్లీ, మార్చి 28

1958వ సంవత్సరపు బియ్యం మిల్లుల పరిశ్రమ ఖాయిదా చట్టం యింకా ఏరాష్ట్రంలోనూ అమలు జరుపబడలేదు. ఈ చట్టంక్రింద రూపొందించిన ముసాయిదా నిబంధనలపై రాష్ట్ర ప్రభుత్వాల యొక్క, తదితరుల యొక్క అభిప్రాయాలను, తెప్పించి వారిదృష్ట్యా ఇండియా ప్రభుత్వం ముసాయిదా నిబంధనలను పరిశీలిస్తోంది. నిబంధనలు ఖరారు చేయబడిన తర్వాత జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో తప్ప తక్కిన అన్ని రాష్ట్రాలలోను చట్టాన్ని అమలు జరపడం అవుతుంది. ఆహార వ్యవసాయ మంత్రి లోక్ సభలో యీవేళ శ్రీ సుబ్బయ్య అంబాళం, శ్రీమతి సుచేత కృపాలానీల ప్రశ్నకు లిఖితంగా సమాధానమిస్తూ పై సంగతి వెల్లడించారు

మధుర, మార్చి 29

మధుర మునిసిపల్ ఎన్నికలలో కమ్యూనిస్టులు అన్ని పార్టీలకన్న అధిక స్థానాలు సంపాదించుకొన్నారు. మొత్తం 88 స్థానాలలో వారు 12స్థానాలకు పోటీచేసిఅన్నిటినిగెల్చుకొన్నారు. గత 10 సంవత్సరాలుగా మునిసిపాలిటీలో అధికారం చలాయిస్తున్న కాంగ్రెసుకు 9 స్థానాలు మాత్రమే వచ్చాయి.

ప్రపంచ ప్రఖ్యాత రచయిత గోర్కీ

"మాక్సింగోర్కీ" అంటే తెలియని, ప్రేమించని దేశమంటూ ప్రపంచంలో ఎక్కడా లేదు. ఆయన కీర్తి నిజంగా అనశ్వరమైనది. సోవియట్ దేశపు విజయ పరంపరలు పెరిగినకొద్దీ ప్రపంచ సామ్యవాదశక్తులు బలపడుతూ మవుతున్నకొద్దీ ఆయనకీర్తి పెంపొందుతుంది. ఈ మహా రచయిత వ్రాతల్లోని సత్యం ప్రపంచ మంతటా కోటానుకోట్ల మానవ శ్రామిక ప్రజల హృదయాలను, మనస్సులనునిత్యంచేరుతున్నది.

లెనిన్ ఇలా అన్నారు: "రచయితగా ప్రారంభ దశనుంచీ గోర్కీ తన యొక్క మహత్తర రచనలద్వారా రష్యాకి, యావత్ప్రపంచానికి చెందిన కార్మిక వర్గ పుద్యమంతో అత్యంత సన్నిహిత సంబంధాన్ని యేర్పరుచుకున్నారు. ఈ ఉద్యమం పెరిగి పెద్దదవడంతో జన సామాన్యంతోసం ముఖ్యంగా కార్మిక వర్గ కోసం సారస్వతాన్ని క్రొత్తగా పుట్టించడంతో గోర్కీ పాత్ర నవ్య సాహిత్య నిర్మాతగా ప్రముఖ తరమైనది

రష్యా జాతికి పన్నెతెచ్చిన ధీశాలి "గోర్కీ" సామాన్య ప్రజల జీవితాల్ని గూర్చి యీయన సంతరించిన విజ్ఞానానుసారం–మరే రచయితకు యింతగా తెలియదు. మానవుడికి అస్పష్టమైన జీవితాన్ని మంచి జీవితాన్ని సాధించే మార్గాలను గొప్ప పుత్కంఠతతో అన్వేషించేవాడు మహా రచయిత గోర్కీ. ప్రపంచ సారస్వతంలోంచి గోర్కీ తన గొంతుక క్రొత్తగా వినిపించ చేశాడు. ఇందులో ప్రపంచ పట్ల తనకు గల బ్రహ్మాండమైన విశ్వాసం. కుతీతులు, కుటిలులైన శ్రీమంతులతో అతడు సల్పిన నిరంతర సంఘర్షణ, మానవుడికి గల ఉజ్వలమైన భవిష్యత్తును గూర్చిన స్వప్నాలు పీట్లన్నటికీ మూలం శాస్త్ర బద్ధమైన సోషలిజం తాలూకు సిద్ధాంతాలను గోర్కీ తూ.చా. తప్పకుండా అంటిపెట్టుకొని వుండటమే

గోర్కీ తీర్చిన క్రొత్తబాట

మానవ జీవిత చిత్రణలో గోర్కీ ఒక క్రొత్తపుంత తొక్కాడు. ఈయన ఒక క్రొత్త సారస్వత పద్ధతిని ప్రవేశపెట్టటమే గాక రష్యన్, ప్రపంచ సారస్వతాలలో చక్కని సాహిత్య సాంప్రదాయాలను యేర్పరచి యిచ్చారు. అడుగడుగునా విప్లవాత్మకమై వర్ధిల్లుతూ సోషలిజాన్ని గమ్యంగా పెట్టుకుని నడుస్తున్న టువంటి వాస్తవిక తను యథార్థంగా చిత్రించడమే గోర్కీ క్రొత్త పద్ధతి. ప్రజలలోని విప్లవ తైతన్యాన్ని మేల్కొల్పడం ద్వారానూ, ఉజ్వల భవిష్యత్తుకై పోరాటం సాగించడమనే వైతాళిక మార్గాన్ని చేబట్టాలని వారికి ఉద్బోధించడం ద్వారానూ ఉద్యమానికి తోడ్పడడమే గోర్కీతన లక్ష్యంగా పెట్టుకున్నారు. తరవాత, సామ్యవాద వాస్తవికతను గూర్చి చర్చిస్తూ గోర్కీ దాని లక్ష్యాలను సరిగ్గా నిర్వచించి చెప్పారు. 1935 లో వ్రాస్తూ "ముఖ్యమైన కర్తవ్యం ఏమిటంటే సామ్యవాద విప్లవాత్మక దృక్పథంతో ప్రపంచాన్ని అర్థం చేసుకోవడమూ, పరిశీలించడమూ – వీటిని ప్రోత్సహించడం" అన్నారు గోర్కీ. జీవితాన్ని మార్చడానికి దీక్ష. సామ్యవాద విప్లవాత్మక దృక్పథమూ పాఠకునిలో కలిగించ గలిగినంత శక్తివంతమైనవి గోర్కీ రచనలు. ఈ కారణం వల్లనే మాక్సింగోర్కీ రచనలు యిప్పటికీ సజీవంగా నేవుండగలుగుతున్నాయి గోర్కీ సర్వదా మన పక్షమే. వారి అనశ్వర ప్రతిభావ్యుత్పత్తులు ఎల్లప్పుడూ మనకు కనిపిస్తూనే వుంటాయి. అన్నివేళలా, ఫలానిది ప్రేమించమన్నప్పుడూ ఫలానిది ద్వేషించమన్నప్పుడూ కూడా

గోర్కీ రచనలు-పాత ప్రపంచానికొక గొడ్డలి పెట్టు

పాత ప్రపంచం నుండి సంక్రమించిన స్వార్థ స్వభావలక్షణాలను సమూలంగా మనుష్యులు విసర్జించేటట్లు చేస్తాయి గోర్కీ పుస్తకాలు. అతడి ప్రఖ్యాత నవలలూ, కథలూ అన్నీ కూడా పాత ప్రపంచాన్ని ఖండిస్తూ చేసిన ఒక తీర్పు వంటివి ఇందువల్లనే గోర్కీ పాత్రలు గతంలోంచి బలాన్ని పుంజుకుని, మానవ జాతి స్వేచ్ఛాసుఖ శాంతుల కోసం నిస్వార్థమైన పోరాటాన్ని నిరంతరం సాగించే మహోజ్వల భావంతో నిండి వుంటాయి.

గోర్కీ తన యొక్క "అమ్మ" అనే నవలలోని ఒక పాత్ర చేత ఈ భూమి పీడర రష్యా పుజ్వలమైన ప్రజాస్వామ్య మౌతుంది అని పలికిస్తాడు. గోర్కీ కల నిజమయింది. చరిత్రలో కనీ వినీ యెరుగనట్టి మహా విప్లవాన్ని, అంటే ఒక మనిషిని మరొక మనిషి పీడించే పాంఘిక భావాన్ని శాశ్వతంగా స్వస్తి చెప్పించిన విప్లవాన్ని ఆయన కళ్లారా చూశాడు. నిర్మాణంలో వున్న ఒక కొత్త సమాజాన్ని శ్రామిక ప్రజల స్వేచ్ఛా రాజ్యాన్ని కూడా ఆయన సందర్శించాడు. సోషలిజం మూలంగా వస్తున్న మార్పుల్ని చూచి వుత్తేజితుడై గోర్కీ నవ రష్యాను గూర్చిన పుస్తకమొకటివ్రాయ సంకల్పించాడు. కాని ఆయనకు వ్రాసే తీరిక చిక్కలేదు. "సోవియట్ దేశాన్ని గురించి," "పీపుల్ కథలు" వంటి సోవియట్ జీవితాన్ని గూర్చి చెప్పే రచనలను విరివిగా చేశారు. అనాటి విభిన్నమైన సమస్యలు చాలా వాటిపై అనేక పత్రికలలో ఎన్నెన్నో వ్యాసాలు వ్రాశారు. సోవియట్ సోషలిస్టు రాజ్యం యొక్క రైతులు కార్మికుల విజయాన్వితపురోగమన పదధ్వనుల ప్రతిధ్వనిగా తన్ను గూర్చి గోర్కీ చెప్పుకున్నారు. ఆయన వుత్త ప్రతిధ్వని మాత్రమే కాదు–ఇంకా ఎక్కువే. ముందుముందు సోషలిజంవల్ల మరింతగా కాగల అవకాశాలను, సోవియట్ భూమిపై జరుగుతున్న మహత్తర కృషిని గూర్చి యింటా–బైటా ప్రజలకు తెలియచెప్పడంలో ఆయన తన మేధస్సును ప్రజ్ఞాపాటవాన్ని వినియోగించి నిస్వార్థమైన సేవచేశారు. ఆయనకు సోవియట్ విధానం, రాజ్యం మానవుని గూర్చి గల భావాలు ఎంత పరిపూర్ణమైన వనీ సమకాలీన సంగతులన్నిటికీ అర్థాన్ని నిశదీకరించడమే గాకుండా అవి భవిష్యత్తు కప్పుడున్న ముసుగును తొలగించి చూపిస్తాయి.

గోర్కీ ముందుగా చూసిన భవిష్యత్తు

సోషలిస్టు చరిత్రను, అంటే మానవ జాతి యొక్క చరిత్రలో క్రొత్త యితిహాసాన్ని సోవియట్ ప్రజలు తమ కృషిద్వారా నిర్మిస్తున్నారని గోర్కీ గాఢంగా విశ్వసించారు. ఇన్నాళ్ళకిగ్రామికుడు తన దేశంలో తనే యజమానినని అనుకోగలిగాడు అన్నారు గోర్కీ. సంస్కృతి విస్తారం బహుళ జనానికి ప్రసరించి వారి వారి సృజనాత్మక శక్తులన్నింటినీ సంపూర్ణంగా వికసింపచేసింది. తనదేశం అద్భుతమైన పరిణామాలకు లోనవుతుందని గోర్కీ ముందుగానే ఊహించాడు. అంటే బంజరు భూములన్నీ సేద్యానికి వచ్చేశాలం, కాస్పియన్ సముద్రాన్ని నల్ల సముద్రంలో కలిపేపే రోజు, శ్వేత సముద్రాన్ని కాలువలతో బాల్టిక్‌తో కలిపే సమయం, సెకాన్ సరస్సునుంచి తీసి కొండల్ని దాటించి ఆర్మీనియాకు జలవిద్యుచ్ఛక్తిని సరఫరా చేసేరోజు ఓల్గా–అంగారా నదులమీద భారీ విద్యుచ్ఛక్తి స్థావరాల్ని నెలకొల్పే కాలం దగ్గరలోనే ఉన్నట్లు పోల్చాడు గోర్కీ. సోవియట్ ప్రజల నిరంతర కృషి వలన ఈ కలలన్నీ చాలా మట్టుకు వాస్తవ రూపాన్ని దాల్చాయి, యింకా కొన్ని ఈ రోజు వరకూ నిర్మాణంలో వున్నాయి రానున్న దశాబ్దాల్లోకి ఎంతో ముందుగా ప్రసరించింది గోర్కీ దృష్టి.

గోర్కీ స్వప్నం

శాస్త్రాల్ని, సాంకేతిక విజ్ఞానాన్ని శ్రామిక ప్రజల పరం చేసినప్పుడు అవి వేటిని సాధిస్తాయి అన్న విషయం పట్ల అపారమైన విశ్వాసం గోర్కీ కున్నది ప్రపంచంలో మొట్టమొదటి అణుశక్తి విద్యుత్కేంద్రం, అణుశక్తితో మంచును ముక్కలుగా కొట్టి నడిచే నౌక మొట్టమొదటి జెట్, టర్బోప్రాప్ విమానాలు మానవ నిర్మితములైన భూమి చుట్టూ తిరిగే ఉపగ్రహాలు, సౌరశక్తిని అందుకున్న మానవ నిర్మిత గ్రహం యివన్నీ తయారు కాలేదా? గోర్కీ కన్న కలలు నిజమయాయనడానికి, మానవుడు ప్రకృతి శక్తుల్ని లొంగదీసుకోగలిగాడనటానికి యింతకన్నా ప్రబలమైన దృష్టాంతం మరేం కావాలి?

సమిష్టి వ్యవసాయ క్షేత్రం యొక్క రైతాంగం, భూస్వామ్య శక్తిని ఎట్లా పారద్రోలినదీ కదలించే ధోరణిలో చెప్పే గోర్కీ వాక్యాల్ని చదువుతున్నపుడు గ్రామీణులు తమ మూర్ఖజీవితానికి ఎట్లా స్వస్తి చెప్

తాగునీటి జిల్లాల

డిప్టీ కలెక్టర్ గారి

అభిప్రాయము: 2-2-57 వ తేదీ డాక్టర్ లుఖ్మాన్ నేత్ర చికిత్స నిపుణునితో నా కంటి పరీక్ష చేయించి. ఒక కంటిజోడు తీసుకొని వారి ప్రఖ్యాత పనితనమును రుజువుచేసికొని, వెలలో కూడా ఎలాటి మోసం లేదని గ్రహించితిని. వీరి పోరూం "జనతా ఆప్టిక్స్" నిజాంపాహిరోడ్ వంటి ముచికోట వీధి యేర్పాట్లు బహు బాగుగా నున్నవి. డాక్టర్ గారు చాలాదినముల నుండి నేత్ర రోగుల సేవ చేయుచున్నారు. వీరి ప్రఖ్యాతి దినదినము అధిక మగుచున్నది. ఇందుకు వీరి అనుభవము, నైపుణ్యము మరియు కార్యదక్షతలే కారణము. తేది 30-8-57.

నేడే చూడండి!
భాస్కర్ ప్రొడక్షన్స్ వారి
బ్రతుకు తెరువు
సావిత్రి, నాగేశ్వరరావు, రంగారావు
రాహత్ మహల్
ముషీరాబాద్
ఆటల సమయాలు: 6-15, 9-30
—ఉదయశ్రీ రిలీజ్—

4 వ దిగ్విజయ సంయుక్త వారం!
రామచంద్ర ప్రొడక్షన్స్ వారి
ఇల్లాలి అదృష్టమే యింటికి భాగ్యము
సావిత్రి, ఆర్. నాగేశ్వరరావు, సీత, దొరైరాజ్, బాలాజీ, వీరప్ప
దీపక్ మహల్ హైదరాబాద్ — మినర్వా సికిందరాబాద్
ఆటల సమయాలు: 6-00, 9-30
(Trupix) — శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

ప్యారడైజ్
సికిందరాబాద్
నేడే చూడండి
ఆటల సమయాలు: 6-00, 9-30
— న్యూమియా రిలీజ్ —
పక్షిరాజావారి
అగ్గిరాముడు
దర్శకుడు: యన్.యం.శ్రీరాములు నాయుడు
BHARAT STUDIO

పామర్రు ఉపాధ్యాయ పండిత పరిషత్ ప్రథమ వార్షికోత్సవం

పామర్రు, మార్చి 26

నిన్న ఉదయము స్థానికోన్నత పాఠశాలలో విద్యాప్రవీణ శ్రీ పి. వి. చలపతిరావు అధ్యక్షతన పామర్రు ఉపాధ్యాయ పండిత పరిషత్ ప్రథమ వార్షికోత్సవము జరిగింది.

శ్రీయుతులు తెన్నేటి సూరి, రంగారావు నాయుడు దివంగతులయినందులకు సంతాపమును తెలియజేశారు. ఉపాధ్యాయ పండితులను రెండు గ్రేడులుగా నిర్ణయించి మొదటి గ్రేడుకు 90 నుండి 220 రూపాయల వరకు, రెండవ గ్రేడుకు 60 నుండి 120 రూపాయల వేతనం ఇచ్చునటు ఏర్పాటు చేయాలని, 1వ ఫారమునుండి సూర్యులు ఫైనల్ వరకు తెలుగు 2 వ భాగమును బోధించటానికి 4 పీరియడ్లు ఏర్పాటు చేయాలని, పట్టణ ఇచ్చే ఏర్పాటు కూడా చేయాలని, ఉద్యోగ విరమణ శాలమును 55 నుండి 60 సంవత్సరములకు హెచ్చించాలని, సారస్వత వార పత్రికను ప్రభుత్వము తరఫున ప్రచురించాలని, పండితుల ఉత్తమ రచనలకు ప్రతి సంవత్సరము బహుమతులివ్వాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ పి. వి. చలపతి రావు అధ్యక్షులుగను, శ్రీ మిక్కిలినేని సుబ్బారావు ఉపాధ్యక్షులుగను, శ్రీ యస్. టి. జి. రాజమన్నార్ కార్యదర్శులు కోశాధ్యక్షులుగను, శ్రీ కోగంటి దుర్గామల్లి కార్జునరావు కార్యదర్శిగను, శ్రీయుతులు అడ్డునిల్లి సుదర్శనరావు, వి. గాంధి, అబ్దుల్ హకీం సాహెబు సభ్యులుగను నూతన సంవత్సరమునకు ఎన్నుకోబడినారు.

కృశ్చేవ్ తన దేశ చరిత్ర విస్మరించడు

రష్యా విప్లవంపై నాసర్ విమర్శ

కైరో, మార్చి 31

సూయజ్ ప్రతిష్టంభన సమయంలో (1956) సోవియట్ యూనియన్ ఈజిప్టుకు నైతిక సహాయం మాత్రమే అందజేసిన దని అధ్యక్షుడు నాసర్ నిన్నరాత్రి ఇక్కడ ఒక ప్రసంగంలో అన్నారు.

ప్రస్తుతం ఈజిప్టుతో కలిసి అరబ్ రిపబ్లిక్‌లో భాగస్వామిగా ఉన్న సిరియా మాత్రం పూర్తి సహాయాన్ని వాగ్దానం చేసినదని ఆయన అన్నారు.

అరబ్ దేశాలలో ఈజిప్టు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు వ్యతిరేక ప్రచారం సాగిస్తున్నారని కూడా నాసర్ ఆరోపించారు.

మధ్యప్రాచ్యంలో ప్రజా స్వామ్యం ద్వారా ఐక్యత సాధించబడాలని ఇటీవల సోవియట్ ప్రధాని కృశ్చేవ్ అన్న మాటలను ప్రస్తావించి నాసర్ ఇలా అన్నారు:

"ఈ రోజున ప్రజాస్వామ్యాన్ని గూర్చి మాట్లాడుతున్న వారు 1917 లో తమ దేశంలో ఏంజరిగిందో గుర్తుకు తెచ్చుకోవాలి. బలప్రయోగం ద్వారా అక్కడి పార్లమెంటును అప్పుడు రద్దు చేయటం జరిగినది."

నాసర్ ప్రసంగాన్ని కైరో రేడియోలో ప్రసారం చేయబడినది.

నాసర్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"అయితే వారు ఇప్పుడు తమ చరిత్రను మరిచిపోయి వారి నాయకుడు తగుదునమ్మా అని మనలనుకి వ్యతిరేక భావాలను రెచ్చగొట్టటానికి యత్నిస్తున్నాడు. ఏ విదేశానికి చెందిన అధ్యక్షుడైనా నాసరే మనలో మన చీలికలు పెట్టలేడు.

"ఇటు పశ్చిమ రాజ్యాలు, అటు ప్రాచ్య రాజ్యాలు ఎవరికీ మన తలవొగ్గం."

1917 రష్యా విప్లవానికి వ్యతిరేకంగా నాసర్ మాట్లాడటం ఇదే ప్రథమం. నాసర్ ప్రసంగంలోని మరొక విశేషం ఏమిటంటే ఇరాక్ ప్రధాని నూరీ అస్సయీద్ పై ఈసారి దాడి చేయలేదు.

సూయజ్ ప్రతిష్టంభన సమయంలో ఈజిప్టుకు సోవియట్ యూనియన్ నైతిక సహాయం మాత్రం చేసిందనీ, ఈజిప్టుఅంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదని నాసర్ అన్నారు. ఈ పరిస్థితి గత యేడాదివరకు, ఈజిప్టు, సిరియా దేశాలు ఐక్యం కావటానికి తమ నిర్ణయాన్ని ప్రకటించేవరకు సాగినది.

"అప్పటి వరకు మేం స్నేహితులం మాత్రంగానే ఉన్నాం. కాని మా రెండు దేశాలమధ్య ఏర్పడిన ఈఐక్యత కమ్యూనిస్టులకు కట్టలేదు. ఎందువల్లనంటే సిరియాలో కమ్యూనిజం అధికారంలోకి రావటానికి సమయం ఆసన్నమైనదని వారు భావించారు."

అధ్యక్షుడు నాసర్ ఇంకా ఇలా అన్నారు. "ఈ విషయాన్ని అప్పుడు నేను కృశ్చేవ్‌తో తెలియపరిచి సోవియట్ రాయబార వర్గీయులు సిరియాలో ఐక్యతను చెడగొడుతున్నారని అనగా కృశ్చేవ్ అటువంటిదేమీ లేదని దానిని నిరాకరించాడు.

"యితే ఇది సోవియట్ యూనియన్‌తో మా సంబంధాలలో మార్పు తీసుకురాలేదు. అరబ్ కమ్యూనిస్టులు స్వయం తులసిమేం అనుకొన్నాం.

"కాని అది నిజంకాదు అందువల్లనే వాళ్ళని నేను ఏకాకులు పిలుస్తాను."

గత యేడాది మాస్కో వెళ్ళప్పుడు అరబ్ రిపబ్లిక్‌లో కమ్యూనిస్టులు పనిచేయటానికి అవకాశం ఇవ్వాలని కృశ్చేవ్ తనని అడిగాడనీ, అంతరంగిక వ్యవహారాలలో జోక్యంగా భావించి అందుకు నిరాకరించాననీ నాసర్ ఈ సందర్భంలో వెల్లడించాడు.

అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం

పశ్చిమ రాజ్యాల షరతులన్నిటికీ రష్యా అంగీకారం

మాస్కో, మార్చి 30

బెర్లిన్, జర్మనీ, తత్సంబంధమైన సమస్యలు చర్చించటానికి మే 11 వ తేదీన బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా విదేశాంగ మంత్రులను కలవటానికి రష్యా అంగీకరించినది.

పై సమావేశానికి పశ్చిమ రాజ్యాల వారు ప్రతిపాదించిన సమయము, స్థలము చర్చసియాలాలను అంగీకరించినట్టు తెల్పుతూ రష్యా నేడు మాస్కోలోని పశ్చిమ రాయబారులకు లేఖలు అందజేసినది.

తూర్పు, పశ్చిమ జర్మనీలకు చెందిన సలహాదారులు సమావేశంలో పాల్గొనాలన్న ప్రతిపాదనను కూడా రష్యా అంగీకరించినట్టు "టాస్" ప్రకటించినది.

ఇరాక్‌లోని బ్రిటిషు దళాల ఉప సంహరణ

ఉభయ ప్రభుత్వాల మధ్య అంగీకారం కుదిరినట్టు అధికార ప్రకటన

లండన్, మార్చి 30

ఇరాక్‌లో హబ్బానియా వద్ద ఉన్న తమ సైనిక స్థావరాన్ని ఎత్తివేయటానికి బ్రిటన్ నిర్ణయించినట్లు నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడినది.

హబ్బానియాలోని బ్రిటిష్ దళాల వారి సామాగ్రి వీలైనంత త్వరలో ఉపసంహరింపబడాలన్న విషయంపై బ్రిటన్, ఇరాక్ ప్రభుత్వాలమధ్య ఒప్పందం కుదిరినదని బగ్దాదులో ప్రకటించినది.

హబ్బానియాలో 800 మంది సైనికులు, 609 మంది వాంకుటుంబ సభ్యులు ఉన్నారు.

మద్రాసు అమెరికా సమాచార కార్యాలయంలో ఇంకా అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఆఫీసరుగా ఉన్న జేమ్స్ బ్రోఫీ స్థానే నియమించబడిన జాన్. డి. క్లేన్ వచ్చారు.

సైప్రస్‌కు సలహా సంఘం

త్వరలో స్థాపించనున్నట్టు మెకారియోస్ ప్రకటన

నికోసియా, మార్చి 30

వచ్చే ఫిబ్రవరి నెలలో సైప్రస్ రిపబ్లిక్ అవతరించే లోగా ఈ మధ్య కాలంలో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికిగాను సైప్రియట్ గ్రీకుల సలహా సంఘాన్ని త్వరలోనే స్థాపించనున్నట్టు ఆర్చి బిషప్ మెకారియోస్ నేడు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజనోత్సవాల సన్నాహాలు

గుంటూరు, మార్చి 30

ప్రథమ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజనోత్సవాలు మే 17 నుండి 24 వరకు రాజమండ్రిలో జరుపనిర్ణయించబడింది. ఇటీవల విజయవాడ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ఆంధ్ర స్టేట్ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ సుందర చంద్ర మౌళీశ్వరరావుగారి అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్‌లో వివిధ జిల్లాల నుండి, వివిధ యువజన, విద్యార్థి సంఘాల, క్రీడా, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు తదితర ప్రముఖులు సమావేశమై ఒక సన్నాహక సంఘాన్ని ఎన్నుకొన్నారు.

యువజనోత్సవ సన్నాహక సంఘానికి అధ్యక్షులుగా వుండుటకు అంగీకరించవలసిందిగా సుప్రసిద్ధ చలనచిత్ర నిర్మాత శ్రీ బి. నాగిరెడ్డి గారిని కోరుతూ తీర్మానించారు.

సినిమారంగంలో పేరు ప్రఖ్యాతులు పొందిన శ్రీమతులు సావిత్రి గణేశన్, యస్. వరలక్ష్మి, శ్రీయుతులు యస్. వి. రంగారావు, రేలంగి వెంకట్రామయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, రమణారెడ్డి, కె. యస్. ప్రకాశరావు, శాతినేని ప్రకాశరావు, తాపీ చాణిక్య, తిలక్ వి. మధుసూధనరావు, యస్. వి. కృష్ణారావు వంటి ప్రఖ్యాత రచయితలు, మహాకవి శ్రీ శ్రీ, ఆదుద్ర, కొడవటిగంటి కుటుంబరావు, అనిశెట్టి, కాళోజి నారాయణరావు, కొండేపూడి, వైరాగి, తుమ్మల వెంకట్రామయ్య, నార్ల చిరంజీవి, ప్రసిద్ధ చిత్రకారులు గోఖలే, సూరన్న వంటి, శాతినేని చలపతిరావు (మ్యూజిక్ డైరెక్టరు), శ్రీ గోపాలస్వామి (డ్యాన్సు డైరెక్టరు) డాక్టర్ యం. చెన్నారెడ్డి, వావిలాల గోపాలకృష్ణయ్యమద్దుంమొహియుద్దీన్, గుత్తా రాజారావు, తిమ్మారెడ్డి, సత్యనారాయణ, ఆంధ్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ దేవతరామమోహనరావు, ఏలూరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ రామరాజు వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘ కార్యదర్శి శ్రీ పి. ఆర్. కృష్ణ సన్నాహక సంఘంలో వున్నారు.

ఉత్సవాలకు సన్నాహాలు చురుకుగా సాగుతున్నవి.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులు, ఆంధ్ర పితామహ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజనోత్సవాలు విజయవంతం కావాలని ఆశీర్వదిస్తూ ఈ క్రింది సందేశం పంపారు:

"మీరు తలపెట్టిన కొత్త ఉద్యమం జయప్రదం కావాలని కాంక్షిస్తున్నాను."

మహాకవి శ్రీ శ్రీ ఆంధ్ర యువలోకాన్ని దీవిస్తూ ఈ క్రింది సందేశం పంపారు:

"ప్రథమ ఆంధ్ర ప్రదేశ్ యువజన విద్యార్థి మహోత్సవాలు జేగీయమానంగా జరిగి, ఆంధ్ర యువలోకపు ఉత్సాహోద్రేకాలు సృజనాత్మక కార్యరూపం ధరించగలవని ఆశిస్తున్నాను."

మార్చి 22న విజయవాడలో సుప్రసిద్ధ రచయిత శ్రీ కొడవటిగంటి కుటుంబరావుగారి అధ్యక్షతన సమావేశమైన ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యవర్గం వారు ప్రదేశ్ విద్యార్థి-యువజనోత్సవాలపై ఈ దిగువ తీర్మానం ఆమోదించారు.

"రాజమండ్రిలో మే 17వ తేదీనుండి 24వ తేదీ వరకు జరుగనున్న ప్రథమ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి. యువజనోత్సవాలకు అభ్యుదయ రచయితలు, కళాకారులందరూ స్వీయ విధాల సహకరించి ఆ ఉత్సవాలను జయప్రద మొనర్చవలెనని కోరుతూ తీర్మానిస్తున్నాం."

సాంస్కృతిక పోటీలు

ప్రథమ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి యువజనోత్సవాలు మే 17 నుండి 24 వరకు రాజమండ్రిలో జరుగుతాయి. ఆ ఉత్సవాల సందర్భంలో సాంస్కృతిక వైజ్ఞానిక రంగాలలో పోటీలు నిర్వహింపబడుతవి. నాటకాలు, నాటికలు, బుర్రకథలు, గాత్రం (సుగమం, శాస్త్రీయం), నాదస్వరములలోను, తెలుగులో కథానిక, వ్యాసం, నాటక, వక్తృత్వంలోను, ఉరుదూలో కథానిక, గేయ వ్యాస రచనలలోను పోటీలు జరుపబడుతవి.

పోటీలలో పాల్గొనువారు ఏప్రియల్ 4వ తేదీ లోపుగా ప్రవేశ రుసుముతో దరఖాస్తులను నాటక, నాటిక లయితే రిజిస్టరు పోస్టులో స్క్రిప్టు (అచ్చు ప్రతిగాని, వ్రాతప్రతిగాని)తో సహాను, 'కార్యదర్శి. ప్రదేశ్ విద్యార్థి యువజనోత్సవ సన్నాహక సంఘం, బ్రాడీపేట, 4 వ లైను గుంటూరు" లేదా "శ్రీ పరుచూరిహనుమంతరావు, ప్రదేశ్ యువజనోత్సవ సన్నాహకసమితి, సాంస్కృతిక వైజ్ఞానిక ఉపసంఘం కన్వీనరు సారథీ స్టుడియోస్, అమీర్ పేట, హైదరాబాదు" చిరునామాకు అందునట్లు పంపవలెను.

ప్రవేశ రుసుము వివరాలు వాసి తెలుసుకో వచ్చును.

వ్యాస రచనకు విషయం: "నవ భారత నిర్మాణంలో యువజనుల పాత్ర" కావు సైజులో సాధారణ దస్తూరిలో 10 పేజీలకు మించరాదు.

నేటి వార్తలు

గురువారం, ఏప్రిల్ 2, 1959

హైదరాబాద్ [ఎ]

405.4 మీ(740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (గ్రా.రి.) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 అట్లూరి వీరభద్రయ్య: నాదస్వరం (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీతపాఠం 8-45 ప్రసార సమాప్తి

మ॥ 12-30 శ్రీ సంసార్ (ఉర్దూ) 1-00 కార్మికుల కార్యక్రమము, పరిక్రమ (రూపకము) హిందీ మాతృశ్రీ రమేశ్ బక్షీ 1-30 ఘజల్ (గా. రి.) 1-50 తెలుగులో వార్తలు 2-00 క్లాసికల్ గీతం (గ్రా. రి.) 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ ఎ వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ ప్రాంతీయ వార్తలు 6-15 మరాఠీలో సూచన, ప్రసార సమాప్తి.

కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 రూపకము (ఉర్దూ) 7-30 ప్రసంగము 7-40 విరామ సంగీతము (గ్రా. రి.) 7-45 రాగం, తానం, పల్లవి

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.
మంగళవారం 31-3-59

నన్నబియ్యం పా॥	65-0-0	77-8-0
,, సాంబర్లు	58-0-0	65-0-0
దొడ్డు బియ్యం	54-0-0	55-4-0
బియ్యం అక్కుళ్లు	54-0-0	57-0-0
19 నెం. బియ్యం	57-0-0	58-0-0
గొట్టె బియ్యము	51-0-0	52-0-0
తెల్ల జొన్నలు	33-0-0	42-0-0
చట్టి ,,	33-0-0	34-0-0
పచ్చ ,,	36-0-0	37-0-0
పసుపు	65-0-0	78-0-0
కందులు	63-0-0	66-0-0
ఎర్రకందులు చి॥	54-0-0	57-0-0
పెసలు	57-0-0	62-0-0
మినుములు	57-0-0	60-0-0
శనగలు	63-0-0	65-8-0
ఉలవలు	36-8-0	—
వెల్లలు	56-0-0	60-0-0
మిర్చి	150-0-0	200-0-0
చింతపండు	100-0-0	117-0-0
ఉల్లిగడ్డ	14-0-0	21-0-0
గోధుమలు	75-0-0	94-0-0
ఎర్రగోధుమలు	65-0-0	66-0-0
,, మక్క	74-0-0	—
కుసుమలు	48-0-0	51-0-0
నువ్వులు	85-0-0	105-0-0
ఇలాతివలుకు చి॥	61-0-0	65-0-0
ఇలాతివలుకు పె॥	93-0-0	94-0-0
ఆముదాలు	59-14-0	60-15-0
వత్తిగింజలు	88-0-0	—
నూనె (సీ॥12 కి)	17-1-0	—
కందిపప్పు పె॥	88-0-0	93-0-0
కందిపప్పు చి॥	78-0-0	82-0-0
మినపప్పు	77-0-0	78-0-0
పెసరపప్పు	80-0-0	90-0-0
శనగపప్పు	77-0-0	73-0-0
సిరిశనగపప్పు	71-8-0	72-0-0
లంకపప్పు	64-0-0	64-8-0
ధనియాలు	127-8-0	131-4-0

వెండి, బంగారం ధరలు

(దెబ్బడ భూమయ్య నారాయణ దుకాణం)

కేజాపు బంగారం	118-75
కినాన్ మార్కు బిళ్లలు	119-00
వెండి తు॥ 100 కి	202-00
వెండి తు॥ 1 కి	2-05
[illegible]	75-00

"కథానిక" కావు సైజులో సాధారణ దస్తూరిలో 10 పేజీలకు మించం దు ఇతివృత్తం, సాంఘికం అయి వుండాలి నాటకాలు, నాటికలలో జిల్లాలవారీగా పోటీలు జరిపి ప్రదేశ్ పోటీలకు దళాలు ఎన్నిక చేయబడును. ఉస్మానియా ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల అంతర్విశ్వకళాశాల పోటీలలో గెలుపొందిన నాటక, నాటిక దళాలు మాత్రం నేరుగా ప్రదేశ్ పోటీలలో పాల్గొనవచ్చు. ప్రతి నటుడు, నటి ఒక నాటకంలోను, ఒక నాటికలోను మాత్రమే పాల్గొనవచ్చు. సాంఘిక నాటకాలు, నాటికలు మాత్రమే పాల్గొనవచ్చు. నాటక ప్రదర్శనకు 2-30 గంటలు, నాటిక ప్రదర్శనకు 1 గంట మాత్రమే టైం యివ్వబడును. ప్రదర్శనలలో గాని, రచనలలో గాని రాజకీయపార్టీల, కుల, మత, పేర్లతో దూషణలు ఉండరాదు. ప్రదర్శన శాలములో కావలసిన వస్తు సామగ్రిని, దుస్తులను ఎవరివి వారే ఇచ్చుకోవలెను. పోటీలు, ప్రదర్శనల ఏర్పాట్లలో సన్నాహక కమిటీ నిర్ణయాలకు అందరూ బద్ధులై వుండాలి.

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)
[మిగతా 4 వ పేజీలో]

8-30 రేడియో వార్తావాహిని 8-45 విరామ సంగీతము (గ్రా.రి) 8-4 ఘజల్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము, గంగాబ్రిడ్జ్ ప్యాకెట్లు 10-00 జె.ఎమ్. డొమింగో: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

బి

42.02 మీటర్లు [7140 కిలోసై]

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

80.86 మీ [9720 కిలోసై]

మ॥ 12-30 పద్మా గోపాల కృష్ణన్ 1-00 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీత్ (గ్రా. రి) 2-20 విజ్ఞాన నిలయ విద్యాంసుడు 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

60.14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్ 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె యవాడ నుండి రిలే) 9-30 హైదరాబాద్ 10-30 వాతావరణ సూచన, 9-15 లలిత సంగీతం (స్టూ. రి) (విజ ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)
[మిగతా 4 వ పేజీలో]

అమ్మకమునకు విశాలమైన భవనం
ఉస్మాన్‌గంజ్, ముజంజాహి మార్కెట్‌లనుంచి ఒక ఫర్లాంగు దూరంలో గోడౌనుకుగాని లేక ఫ్యాక్టరీకిగాని అనుగుణ్యంగా నున్న ఒక భవనం సమంజసమైన నిబంధనలపై అమ్మకానికి గలదు. పెద్ద పెద్ద గదులు, విశాలమైన ఖాళీస్థలం. వివరాలకు: బాక్స్ నెం 300, రెహనుమా-ఎ-దక్కన్ పత్రిక, అఫ్‌జల్‌గంజ్, హైదరాబాద్.

అద్దెలపై విడిది గృహం
వివాహాలకు, సమ్మేళనములకు ఇతర శుభకార్యాలకు అద్దెపై విడిదిగృహం ఇవ్వబడును. పెద్ద పెద్ద గదులు, అందమయిన తోట గలవు. వివరములకు: సయ్యద్ లతీఫుద్దీన్, కేరాఫ్ సయ్యద్ యూసఫ్ ఉద్దీన్, ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల ఎదుట, అసఫ్‌నగర్, సిమెంటు రోడ్, హైదరాబాద్. సంప్రదింపుల సమయాలు: ఉ॥7నుంచి 11గంటలవరకు

చీరలు
అన్ని సందర్భాలకు
అందరి అభిరుచులకు
అన్ని సమ్మేళనములకు
మా వద్దకు వచ్చి ఎన్నుకోండి
ఫ్యాషన్స్ పార్క్ లేన్ ఫోన్ 6258

ధారాళంగా గాలి వచ్చే సౌకర్యవంతమైన గదులకు
సందర్శించండి
గార్డెన్ లాడ్జ్
గార్డెన్ రెస్టారెంట్
సరోజినిదేవిరోడ్, సికిందరాబాద్
వారి యాజమాన్యాన నిర్వహింపబడుతోంది
ఫోన్: రెస్టారెంట్: 6905 — లాడ్జ్: 7,723

11 వ దిగ్విజయ సంయుక్త వారం!
శివాజీ ప్రొడక్షన్స్ వారి
అమర్ దీప్
జమరుద్ హైదరాబాద్ — అజంతా సికిందరాబాద్
ఆటలు: 6-15, 9-30 — ఆటలు: 6-30, 9-30
(Trupix) — జగన్ పిక్చర్స్ రిలీజ్ —

విజయవంతమైన 8-వ సంయుక్త వారం
సుజనా పిక్చర్స్ వారి
సతీతులసి
సాగర్ రాజేశ్వర్ మార్కండేయ
హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్
ఆటల సమయాలు: 6-00, 9-30
— చమ్రియా రిలీజ్ —

హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్
అజామాబాద్, హైదరాబాద్ [ఆం. ప్ర]

మా కాంట్రాక్టర్లకు, పోషకులకు ఈ ప్రకటన మూలకంగా తెలియజేయడమేమనగా, 1959 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి మా ఇన్ ఫెక్టాంక్ గ్రైన్ వాటర్ రగలు, తెలంగాణా జిల్లాలలో మాత్రం, అనగా హైదరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం మెట్టు, కరీంనగర్, నల్లగొండ, నిజామాబాద్, ఆదిలాబాద్‌లలో ఈ క్రింద తెలిపిన విధంగా అమలులో ఉంటాయి:

ఒకేసారి ఒక గ్రోస్ : గ్రోసుకు రు. 150/- నూటికి 10 వంతులు తగ్గింపు, అమ్మకం పన్ను అదనం.

1 నెల డబ్బాలుగా అయితే: గ్రోసుకు రు. 150/- నూటికి 4 వంతులు తగ్గింపు అమ్మకం పన్ను కలుపుకొని

చిల్లర ధర : సీసా 13 : రు. 1-10 న. పై.

గమనిక: ఒకేసారిగా కనీసం 6 డజన్లకు ఆర్డరు ఇచ్చినట్లయితే గూడ్స్ రైలు ద్వారా గమ్య స్థలానికి ఎఫ్. ఓ. ఆర్. ఇవ్వబడును. ఇతరులకు జారీ చేయబడిన సర్క్యులర్లు, ధరలు ఈ ప్రకటనతో రద్దు అగును.

తేది 30-3-59 — అమ్మకం విభాగం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండరు నోటీసు

రిజిస్టరైన పి. డబ్ల్యు. డి. కాంట్రాక్టర్ల వద్ద నుండియు, ప్రసిద్ధి వహించిన సంస్థల వద్ద నుండియు ఆర్. సి. సి. ఫ్రేమ్డ్ నిర్మాణాలలో అనుభవంగలవారి వద్ద నుండియు దిగువ పేర్కొన్న పనులకై సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు	కాంట్రాక్టు మొత్తం సుమారు	కాంట్రాక్టు పద్ధతి	బయానా ధనం	కాంట్రాక్టు కాలపరిమితి	టెండరు పత్రం వెల
1.	హైదరాబాద్‌లో సుల్తాన్ బజారులో మాజీ రెసిడెన్సీ వద్ద ఉస్మానియా వైద్య కళాశాల భవన నిర్మాణం స్లిన్ మట్టము పై ఆర్. సి. సి. ఫ్రేమ్డ్ నిర్మాణం.					
1.	ఎ. బ్లాకు – 4 ఫ్లోర్లతో	12,54,000	సీస్ వర్క్ కె - 2	31,450	12 నెలలు	రు. 25-50 న. పై.
2.	బి. బ్లాకు – కొంత భాగం వాలుగు ఫ్లోర్లు, కొంత భాగం 3 ఫ్లోర్లతో	5,63,500	,,	14,090	8 ,,	రు. 18-33 ,,
3.	సి. బ్లాకు ,, ,,	3,28,800	,,	8,220	6 ,,	రు. 17-34 ,,
4.	డి. బ్లాకు ,, ,,	3,28,800	,,	8,220	6 ,,	రు. 17-34 ,,

1. 1-5-59 తేదీ సా. 3-30 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును.
2. టెండర్లు 1-5-59 తేదీ సా॥ 4 గం. లకు దిగువ సంతకం చేసిన అధికారిచే స్వీకరించబడును.
3. 20-4-59 నుండి 28-4-59 వరకు ఆఫీసు పని చేయు రోజులలో పని చేయు వేళలలో పైన పేర్కొన్న పనులకు ఎదురుగా చూపిన వెలకు స్పెసిఫికేషన్లు, రేట్లు షెడ్యూలు వగైరాలతో సహా టెండరు పత్రములు విక్రయించబడును.
4. అగ్రిమెంట్లు తేదీయే మార్కవుట్ తేదీగా పరిగణించి, ఆ తేదీల నుండి ఆయా పనులకు ఎదురుగా చూపిన కాలపరిమితిలోగా పనులు పూర్తి చేయవలెను.
5. ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికట్లు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే యీ పనులకు టెండర్లు పంపవర్తులు.
6. ఈ పనులు ఎం. డి. ఎస్. ఎస్ – 1951 ఆగస్టు, 1956 పునర్ముద్రణ పద్ధతి ననుసరించియు, సాధారణ భవన నిర్మాణ కార్యక్రమాలకు సంబంధించిన ప్లెయిన్ మరియు రియన్‌ఫోర్స్‌డ్ కాంక్రీట్ నిర్మాణాలకు సంబంధించిన ఇండియన్ స్టాండర్డ్ కోడ్ ననుసరించియు జరుగును.

సం. కె. రామస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్స్
సర్కిలు, హైదరాబాద్ – దక్కన్.

ఎగువసభలో రెండు వాయిదా తీర్మానాలకు అనుమతి నిరాకరణ

హైదరాబాద్, మార్చి 30

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధ్యక్షుడు శ్రీ మాడపాటి హన్మంతరావు గారు నేడు రెండు వాయిదా తీర్మానాలకు అనుమతి నిరాకరించారు. ఒకటి విశ్వాసం విశాఖపట్నం చక్కెర ఫ్యాక్టరీలో సుమారు 200 మంది కార్మికుల తొలగింపుకు సంబంధించినది. దీనిని శ్రీ వి. విజయరమణ ప్రవేశపెట్టదలచారు. రెండవది ఎన్. జి. ఓ. లు కనీస వేతనాలకు ప్రభుత్వం అంగీకరించనందుకు, వేతనాల కమిటి నివేదిక రెండవ భాగాన్ని ఇంకా ప్రచురించనందుకు సంబంధించినది. దీనిని శ్రీ సుబ్బశాస్త్రి, శ్రీ కోటి నారాయణరావు, వి. పురుషోత్తం, ఎమ్.వి. కృష్ణారెడ్డి, వి. కృష్ణారెడ్డి కలసి ప్రవేశపెట్టారు.

ఫ్లాషుపబ్లికేషన్స్ సంపాదకునిపై దాడి

హైదరాబాద్, మార్చి 30

ఫ్లాష్ పబ్లికేషన్ సంపాదకుడు శ్రీ పద్మనాభన్‌పై నిన్న హార్డుకర్‌బాగ్ ప్రాంతంలో ఎవరో కొందరు దుండగులు దాడిచేశారు. శ్రీ పద్మనాభన్‌కు గాయాలు తగిలినవి.

శ్రీ పద్మనాభన్ అలా వెడుతుండగా ఎవరో కొందరు పైళ్ళపై వచ్చి ఆయనను ఢీకొన్నారట. అదేమిటని ప్రశ్నించగా పైనబడి బాగా కొట్టారట. ఈ సంఘటన గురించి శ్రీ పద్మనాభన్ పోలీసులకు తెలియజేశారట. పోలీసు అధికారులు దర్యాప్తులు జరుపుతున్నారు.

హైదరాబాద్, మార్చి 31

శ్రీ పెద్దిరెడ్డి ఎం. ఎస్. సి. గారికి ఆంధ్ర విశ్వవిద్యాలయం సిలిక్స్‌లో డాక్టర్ పట్టాన్ని ప్రసాదించింది.

పోయిన యవ్వనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును, యోగ్యతనుసంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధడాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టరు గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో, నిరాశచెందిన వేలకొలది యౌవ్వనులకుజీవించడానికిచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈసువర్ణావకాశం వల్ల లాభం పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులమ గూడా నమ్మకంగా బాగుచేశారు. సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గంటల నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్

నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

రేపు 2వ తేదీన

హైదరాబాద్, మార్చి 31

జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనటానికిగాను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ఏప్రిల్ 2వ తేదీ మధ్యాహ్నం ఢిల్లీ బైలుదేరి వెళుతున్నారు. తిరిగి 5వ తేదీ మధ్యాహ్నం ఆయన నగరానికి తిరిగి వస్తారు. అదే రోజున అర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు కూడా ఢిల్లీ వెడుతున్నారు.

మంత్రుల గైర్‌హాజరు కారణంగా బొంబాయి అసెంబ్లీ వాయిదా

సభకు ప్రభుత్వం క్షమార్పణ

బొంబాయి, మార్చి 31

అధికారబిల్లును ప్రతిపాదించేటందుకు సభలో ఒక మంత్రి కూడా లేనికారణంగా బొంబాయి అసెంబ్లీ మళ్ళీ నేడు కొంతసేపు వాయిదా పడినది.

అసెంబ్లీ ప్రస్తుత సమావేశాలలో మంత్రులులేని కారణంగా ఇదివరకు ఒకసారి సభను కొంతసేపు వాయిదా వేయటం జరిగింది.

మంత్రులు, ఉపమంత్రులు మొత్తం 20 మందికరకు ఉన్నప్పటికీ, బిల్లు ప్రతిపాదించేటందుకు మంత్రి లేనికారణాన రెండవసారిగా సభ వాయిదా వేయవలసిన పరిస్థితి ఏర్పడటం నిజంగా ఆశ్చర్యకరమని సభ మళ్ళీ సమావేశమయినపుడు స్పీకర్ శ్రీ ఎస్. ఎల్. నిలామ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఇందుకు సంజాయిషీ చెప్పుకోవలసి ఉంటుందని కూడా ఆయన అన్నారు.

"ఏదో పొరపాటు జరిగి పోయిందని" న్యాయశాఖమంత్రి తర్వాత సభకు క్షమార్పణ చెప్పుకున్నారు.

ఆకాశవాణి

(8వ పేజీ తరువాయి)

ఉ॥ 6–30 శుభోదయం, ప్రసార విశేషాలు 6–35 వాద్య సంగీతము 6–40 భక్తిరంజని: త్యాగరాజ సంకీర్తనలు 7–00 తెలుగులో వార్తలు 7–15 అట్లూరి, వీరభద్రయ్య: నాదస్వరం, అన్నవరపు ముసలయ్య: డోలు 7–45 సంగీత శకుణ 8–00 ఆంగ్లమున వార్తలు 8–15 హిందీలో వార్తలు 8–30 ప్రసార సమాప్తి.

మ॥ 12–30 గాత్ర సంగీతము(గా.8) 1–00 శాస్త్రీకుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే) 1–30 లలిత సంగీతం (స్టూ. 8.) 1–50 తెలుగులో వార్తలు 2–00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6–00 స్థానిక ప్రకటనలు 6–05 ప్రాంతీయ వార్తలు 6–15 గ్రామస్థుల కార్యక్రమము 7–00 తెలుగులో వార్తలు 7–15 గ్రామస్థుల కార్యక్రమము 7–30 ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే) 7–40 విరామ సంగీతం 7–45 రాగం, తానం, పల్లవి: ఓలేటి వెంకటేశ్వర్లు 8–30 రేడియో వార్తా వాహిని 8–40 గాత్ర సంగీతం (గ్రా 8.) 9–00 ఆంగ్లమున వార్తలు 9–15 లలిత సంగీతం (స్టూ.8.) 9–30 అఖిల భారత రూపక కార్యక్రమము 10–00 అట్లూరి వీరభద్రయ్య: నాదస్వరం 10–30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కుల్దీప్ మెడికల్ హాల్

నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్.

సీటో ప్రాంతంలో చైనా వాణిజ్యం విస్తరణ

కూటమి దేశాల ఆందోళన

వెల్లింగ్‌టన్, న్యూజిలాండ్, ఏప్రిల్ 1

కమ్యూనిస్టు దేశాలు, అందులో ప్రత్యేకించి చైనా జరుపుతున్న ఆర్థిక దాడుల ఫలితంగా సీటో (ఆగ్నేయాసియా కూటమి) రాజ్యాలకు గత సంవత్సరంలో చాలా ఆందోళన కల్గిందని నేడిక్కడ విడుదల చేయబడిన 1958 సీటో వార్షిక నివేదిక తెల్పుతున్నది.

సీటో కార్యదర్శి శ్రీ పోలే సరాసిన్ (థాయిలాండ్) ఈ నివేదికను విడుదల చేశారు. గురువారం నాటినుంచి రెండు రోజులపాటు ఇక్కడ జరిగనున్న సీటో సైనిక సలహాదారుల సమావేశంలో పాల్గొనటానికి ఆయన నేడిక్కడికి వచ్చారు. వచ్చే బుధవారం [ఏప్రిల్ 8] నుంచి ఇక్కడ జరిగే కౌన్సిల్ సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు.

1954లో ఏర్పడిన ఈసీటోలో బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్తాన్, థాయిలాండ్, ఫిలిప్పీన్స్ దేశాలు సభ్యత్వం కల్గి ఉన్నాయి.

కమ్యూనిస్టు ఆర్థిక దాడి గురించి ఆ నివేదికలో ఇలా ఉంది:

"కమ్యూనిస్టు చైనాకు సంబంధించి నంతవరకు ఉత్పత్తి చేయబడిన వస్తువులను, ముడి పదార్థాలను ఆదేశం ఇతోధికంగా ఎగుమతి చేయటానికి విదేశ మారక ద్రవ్యం సంపాదించుకోవాలన్న కోరిక ఒక కారణమైనప్పటికీ, ఈ ప్రాంతంలో వ్యాపారం దెబ్బతీయాలని బుద్ధి పూర్వకంగా ప్రయత్నాలుకూడా జరుగుతున్నది.

"నమయానికి చౌకధరలు కలవస్తులను బజార్లలో గుప్పించి కమ్యూనిస్టు చైనా సీటో ప్రాంతంలోస్థానిక వ్యాపారంపైన "స్వతంత్ర" దేశాలతో జరిగే సాధారణ వాణిజ్యం పైన గట్టి దెబ్బ తీసినది.

"ఈవస్తువుల అమ్మకం ద్వారా లభించిన మొత్తంలో కొంతభాగం దుష్ప్రచారానికి, విధ్వంసక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారు."

సీటో ఆర్థిక నిపుణులు 1958 సమావేశంలో కమ్యూనిస్టుల ఆర్థిక దాడిని గురించి చర్చించారు. ఇపుడు దానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి పరిశీలన జరుపుతున్నారు.

ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు దురాక్రమణ ప్రమాదం తగ్గిందనటానికి ఎంతమాత్రం వీలు లేదని కూడా ఆ నివేదిక ప్రకటించినది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు

నేటినుంచి ప్రారంభం

హైదరాబాద్, మార్చి 31

ఏప్రిల్ నెల 1వ తేదీన ఏర్పాటు చేయబడే విద్యుచ్ఛక్తి బోర్డుకు పూర్తయిన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలు మాత్రమే అప్పగించబడగలవని నేడిక్కడ అధికారికంగా ప్రకటించబడినది.

కొత్త ప్రాజెక్టులకు పరిశోధనలు, కొత్త ప్రాజెక్టుల నిర్మాణం విద్యుచ్ఛక్తి ఉత్పాదన వ్యవహారాలను ప్రభుత్వమే నిర్వహిస్తుందని నేడు వెలువడిన ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడినది

ఛీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్. ఎ కాదిర్ ఇకముందు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల ఛీఫ్ ఇంజనీర్‌గా వ్యవహరిస్తారు. నిర్మాణం నిర్వహణ వ్యవహారాల [తెలంగాణా] శాఖకూడా ఆయన అధీనంలోనే ఉంటుంది. ప్రస్తుతం ఎడిషనల్ ఛీఫ్ ఇంజనీర్ అయిన శ్రీ వి. పప్పు విద్యుచ్ఛక్తి బోర్డు ఛీఫ్ ఇంజనీర్‌గా వ్యవహరిస్తారు విశాఖపట్టణం, కర్నూల్, విజయవాడ. అనంతపురం సూపరింటెండింగ్ ఇంజనీర్లు, నిర్మాణం, నిర్వహణ (తెలంగాణా) శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ బోర్డు అధికారులుగా వ్యవహరిస్తారు.

మత కలహాలు

[1వ పేజీ తరువాయి]

కల్లోలిత ప్రాంతాలలో గస్తీ తిరుగుతున్నాయి.

గత ఆదివారంనాడు నగరంలో మత కలహాలు ప్రారంభమైనాయి.

భోపాల్‌లోని మత కలహాలను గురించి చర్చించటానికి మధ్య ప్రదేశ్ విధాన్ సభలో నేడు 5 వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టబడినాయి ఆ ఐదుతీర్మానాలలో రెండు సక్రమంగా లేవని, స్పీకర్ త్రోసిపేశారు. మిగిలిన మూడు తీర్మానాలను చర్చించటానికి అనుమతిని నిరాకరించారు.

ఆత్మరక్షణకోసం ఒక పోలీసు కానిస్టేబుల్ నేటి ఉదయం కాల్పులు జరపవలసి వచ్చిందని, ఆకాల్పులవల్ల ఎవరూ మరణించినట్టు వార్తలు చేరలేదని కూడా ఉపమంత్రి తెలియచేశారు.

నిన్నటిరోజున పోలీసులు 8 చోట్ల కాల్పులు జరిపారు.

మధ్యాహ్నం 12 గంటల మొదలు సాయంత్రం 5 గంటలవరకు నగరంలోని కల్లోల ప్రాంతాలలో కర్ఫ్యూ విధింపబడినదని కూడా ఉపమంత్రి ప్రకటించారు.

కొన్ని ప్రాంతాలలో పోలీసులు సోదా చేయగా 175 పదునైన మరణాయుధాలు పట్టుబడినాయని, వీటిలో నిన్నటిరోజున ఒక మసీదులో దొరికిన 65 ఆయుధాలు కూడా చేర్పబడినాయని ఉపమంత్రి అన్నారు

నిన్నటిరోజున ఒక మసీదులో 100 మంది అరెస్టు చేయబడినారని, వారిలో దుర్మార్గులని పోలీసుల జాబితాలోఉన్న వారు మినహా మిగిలిన అందరూ విడుదల చేయబడినారని,ప్రస్తుతం కల్లోలాల సందర్భంలో అరెస్టు చేయబడి జైలులో ఉన్నవారి సంఖ్య 350 అని కూడా ఉపమంత్రి తెలియచేశారు.

ప్రస్తుతం పరిస్థితిని అదుపులోకి తీసుకురావటానికి తగినంత సిబ్బంది నగరంలో ఉన్నదని, నేటి ఉదయంనుంచి చెదురుగా జరిగే సంఘటనలు తప్ప, మూకుమ్మడిగా ఎక్కడా అల్లర్లు జరగలేదని, పరిస్థితి ప్రస్తుతానికి అదుపులో ఉన్నా అది తిరిగి ఎప్పుడు చెలరేగేది చెప్పటం కష్టమని, ఏదేమైనా తగు చర్యలు తీసుకోబడతాయని కూడా శ్రీ దీక్షిత్ అన్నారు.

నిన్నటిరోజున రైలు స్టేషన్‌వద్ద ఒక గూండా ముగ్గురు నలుగురు వ్యక్తులను కత్తితో పొడిచాడని, అతడిని ఉదయం పోలీసులు అరెస్టు చేశారని కూడా శ్రీ దీక్షిత్ తెలియపరిచారు,

కొన్ని ప్రాంతాలలో దుకాణాలు తగులబెట్టబడినట్టు వార్తలు వచ్చినాయని, అయినా సభ్యులు మత సామరస్యాన్ని సాధించటానికి తగు కృషి చేయాలని, వదంతులు ప్రజలకుండా చూడాలని కూడా ఉపమంత్రి శ్రీ దీక్షిత్ సభ్యులకు విన్నవించుకున్నారు

పై ప్రకటనమీద ఏవిధమైన చర్చకు స్పీకర్ అనుమతించలేదు.

టిబెట్ విషయాన్ని సీటో రాజ్యాలు చర్చిస్తాయట

లండన్, మార్చి 30

టిబెట్ విషయంపై సీటో మంత్రివర్గ మండలి చర్చ జరుపబోతున్నట్టు తెలుస్తున్నది వెల్లింగ్‌టన్‌లో [న్యూజిలాండ్] ఏప్రిల్ 8, 10 తేదీలలో ఈ చర్చలు జరుగవచ్చునట.

టిబెట్ సీటో ఒడంబడికకు చెందిన ప్రాంతంలో లేదు. అయినప్పటికీ ఒడంబడిక ప్రాంతంలోని దేశాలతో టిబెట్ తిరుగుబాటును గూర్చిన అభిప్రాయాలను గూర్చి ఆసియా దేశాలలో వారు పరిశీలిస్తారట.

టిబెట్‌లో తిరుగుబాటును చైనా ప్రభుత్వం అణచివేయటాన్ని గూర్చి బ్రిటన్ ఇంతవరకు ఎటువంటి వ్యాఖ్యానాని చేయలేదు. టిబెట్‌పై చైనా సార్వభౌమత్వాన్ని బ్రిటన్ గుర్తిస్తున్నది.

[బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ దేశాలు సీటోలో-ఆగ్నేయ ఆసియా ఒడంబడిక కూటమి-సభ్యులు.]

మాజీ టిబెట్ ప్రధాని ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఉన్నారనీ, ఆయన ఎక్కడ ఉంటే అక్కడే టిబెట్ ప్రభుత్వం ఉంటుందని టిబెట్ అధిపతి ఇప్పటికీ ఆయనేనని శ్రీ లుఖాంగ్వా అన్నారు.

దలైలామా జబ్బుగా ఉన్నాడనే వార్తను నమ్మలేనని ఆయన చెప్పారు

చైనాతో ఒప్పందం జరిగినదని మొదలు టిబెట్‌లో మత, సాంస్కృతిక సంస్థలను నాశనం చేయటానికి చైనీయులు ప్రయత్నించారనీ, ఇక సహించలేక టిబెట్ ప్రజానీకం తిరగబడి ఒప్పందాన్ని రద్దు చేశారనీ ఆయన అన్నారు

టిబెట్ సమస్యను వ్యక్తిగతంగా ఐక్యరాజ్య సమితికి తీసుకుపోదలచినట్టు ఆయన చెప్పారు.

శ్రీ లుఖాంగ్వా, మరి కొందరు టిబెట్లు నేటి ఉదయం ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు శ్రీ నెహ్రూ టిబెట్ సంఘటనలకు "చాలా విచారిస్తున్నారు" అని శ్రీ లుఖాంగ్వా అన్నారు. టిబెట్ ప్రజలపట్ల శ్రీ నెహ్రూ తన సానుభూతిని తెలియజేశారనికూడా ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూకు టిబెటన్ పౌరులు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. శ్రీ నెహ్రూ తప్ప మరొకరు లాసా ప్రజలకు ఈ పరిస్థితిలో మేలు చేకూర్చలేరని విజ్ఞాపన పత్రంలో పేర్కొనబడినది. లాసాలో మతగురువులకు చికిత్స చేసేటందుకుగాను భారతీయ దళాన్ని పంపాలనికూడా వీరు శ్రీ నెహ్రూను కోరారు.

టిబెట్ పరిస్థితిలో ఇండియా జోక్యం

ప్రతినిధి వర్గీయులకు ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 31

కాలింపాంగ్‌కు చెందిన టిబెటన్లు నేడు ప్రధాని నెహ్రూను సందర్శించి ప్రస్తుత టిబెట్ పరిస్థితిపైన ఒక మహజరును ఆయనకు సమర్పించుకున్నారు.

ప్రతినిధివర్గీయుల మహజరు నందుకున్న ప్రధాని నెహ్రూ, వారి పరిస్థితిపట్ల సానుభూతిని ప్రకటిస్తూ, వారికి ఈ విషయంలోఇండియాచేయగల సహాయం ఏమీ ఉండదని తెలియ పరచినట్టు భావింపబడుతున్నది.

ప్రతినిధి వర్గీయులు ప్రధాని నెహ్రూకు తెల్లని శాలువలను బహూకరించారు. అనంతరం వారు ఢిల్లీలోని బౌద్ధ విహారానికి వెళ్ళి దలైలామా క్షేమం కోసం ప్రార్థనలు జరిపారు.

లడాక్‌లోని లామాల అధిపతి అయిన శ్రీ కుసుక్ బకూలా150 మంది వరకు ఉన్న పై ప్రతినిధి వర్గీయులతో పాటు ప్రధాని నెహ్రూను సందర్శించటం జరిగింది.

రాజధానిలో ఉన్న టిబెట్లను చాలమంది నేడు తమ తమ ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు.

ప్రభుత్వ ప్రకటన

ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న టిబెట్లు చాలామంది నేటి ఉదయం ప్రధాని నెహ్రూను సందర్శించారని, టిబెట్‌లోని ప్రస్తుత పరిస్థితిపట్ల తమ ఆందోళనను ఆయనకు విన్నవించుకున్నారని, వారి విజ్ఞప్తిని సావధానంగా విన్న ప్రధాని నెహ్రూ టిబెట్ పరిస్థితి శాంతియుతంగా పరిష్కరింపబడగలదన్న ఆశాభావాన్ని మాత్రం వెలిబుచ్చారని నేడొక అధికారిక ప్రకటన వెలువడినది.

టిబెట్ పరిస్థితిలో జోక్యం కలిగించుకోవటంగాని, అక్కడి పరిస్థితిని విషమింపజేసే చర్యను దేనిపైనా చేయటంగాని ఇండియాకు ఇష్టం లేదని ప్రధాని నెహ్రూ వారికి తెలిపినట్టు కూడా పై ప్రకటనలో ఉన్నది.

దిగుమతి విధానం

(1వ పేజీ తరువాయి)

బట్టలు, దుస్తులకు సంబంధించిన మరి కొన్ని బటముల కోటాలు తగ్గించబడినాయి.

మందులకు, మందు దినుసులకు సంబంధించిన కోటాలు కొద్దిగా తగ్గించటం జరిగింది. కాని, గంధకానికి సంబంధించిన కొన్ని మందుల కోటలు పెంచటం వల్ల పై తగ్గింపు పాటింపదగినదికాదని ఒక అధికారి అన్నారు. "మెర్క్యురిక్ క్లోరైడ్" "ఫాస్‌ఫారిక్ యాసిడ్" "డై-కాల్షియం ఫాస్ఫేట్"ల కోటాలు ఉపసంహరించుకోబడినాయి.

కర్జూరపు పళ్ళు, ఆటలలో వాడే" "గ్లోవ్సు" వక్కలు, ఎక్సుపోజ్ చేయబడిన ఫిల్ములు, ముద్రణకు ఉపయోగించే కాగితం, పాకింగ్, రాపింగ్ కాగితం, కృత్రిమ పట్టు,నూలు దారం–వీటికి సంబంధించిన దిగుమతి విధానం త్వరలోనే ప్రకటింపబడుతుంది.

న్యూస్ ప్రింట్ విషయంలో 1957లో ఉన్న వాడకం కాక 1958 వాడకం లెక్కలోకి తీసుకోబడుతుంది. 15 శాతం తగ్గింపు 10 శాతంగా మార్చబడుతుంది.

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Press, Mukarramjahi Road Hyderabad, Editor: K. S. Subrahmanyam

గాంధ్రీ గురూజీ నిరాహార దీక్ష

పోర్చుగల్ గవర్నర్‌కు లేఖ వ్రాస్తున్నారట

వాపీ (సూరత్ జిల్లా), మార్చి 31

డామన్‌లో ప్రవేశించటానికి పోర్చుగల్ అధికారులు అనుమతి నిరాకరించినందుకు నిరసనగా 14 రోజులు నిరాహార దీక్ష ప్రారంభించిన శ్రీ గాంధ్రీ గురూజీ నేడు ఇక్కడనొక విలేఖరితో "ఆత్మపరిశుద్ధ్యం" కోసం దీక్ష సాగిస్తున్నానని అన్నారు.

దీక్ష ప్రారంభమై ఇది నాలుగవ రోజు. గురూజీ చాలా నీరసంగా ఉన్నారు. ఇండియాలో పోర్చుగల్ స్థావరాలను గూర్చి పోర్చుగల్ గవర్నర్‌కు లేఖ వ్రాస్తున్నానని కూడా ఆయన అన్నారు. లేఖ వివరాలను వెల్లడించటానికి ఆయన ఇష్టపడలేదు.

హైదరాబాద్, మార్చి 31

తెలంగాణాలోని న్యాయశాఖను పునర్వ్యవస్థీకరించాలన్న పథకం ప్రకారం ఖమ్మం, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల కలెక్టర్‌లు జిల్లా మ్యాజిస్ట్రేట్‌లుగా నియమింపబడినారు.

డామన్ సరిహద్దుకు 25 గజాలదూరంలో ఒక చెట్టుకింద ఆయన నిరహారదీక్ష సాగిస్తున్నారు.

3_4_59 న ప్యాలెస్‌లో 12-30 గంటలకు విడుదల!

క్వాత్రా ఫిల్మ్స్ వారి

అదాలత్

సర్దీస్, ప్రదీప్ కుమార్, ప్రాణ్, రూప్‌మాల, మురాద్, లేట్ యాకూబ్

దర్శకత్వం: కాళిదాస్ సంగీతం: మదన్ మోహన్

ప్యాలెస్ హైదరాబాద్ — శుక్ర, శని, ఆదివారాలు 4 ఆటలు 12-30, 3-30, 6-30, 9-30

కమల్ హైదరాబాద్ — శుక్ర, శని, ఆదివారాలు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

అజంతా సికిందరాబాద్

ప్యాలెస్‌లో మాత్రం 6 నుంచి 9 వ తేదీ వరకు 3-30 గంటలకు మ్యాటినీ

(Trupix) — మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్ —

విజయవంతమైన 4 వ సంయుక్త వారం!

"అమరజ్యోతి", "తుకారాం", "పడోసి", "ఆద్మీ" వంటి ఉత్తమ చిత్రాలను నిర్మించిన నిర్మాతలు, తమ మరొక ఉత్తమ కానుకతో తిరిగి ఉన్నత స్థానాన్ని ఆక్రమించారు...

ప్రభాత్ పిక్చర్స్‌వారి

గజగౌరి

సులోచన, రత్నమాల, సాహుమోడక్, నానాపాల్సికర్.

దర్శకత్వం: రాజాఠాకూర్ సంగీతం: సుధీర్‌ఫడ్‌కే

ప్రభాత్ హైదరాబాద్ — చిత్ర టాకీస్ సికిందరాబాద్

ఆటల సమయాలు: 6-30, 9-30

మిరాట్వాడాలో బుకింగ్స్‌కై

మరాట్వాడాలో బుకింగ్‌కై పూర్ణా పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్, సికిందరాబాద్.

రేపు మ॥ 3-30 గంటలకు బహ్మాండమైన విడుదల!

హైదరాబాద్ నగర సుందర దృశ్యాలు ఈచిత్రంలో చూడండి!

దీప్ అండ్ ప్రదీప్ ప్రొడక్షన్స్‌వారి

ఏక్ షోలా

నటీనటులు: మాలాసిన్హా, ప్రదీప్‌కుమార్, నజీర్ హుస్సేన్, ధూమల్, బేబీనాజ్, శుభాఖోటే.

దర్శకుడు: చంద్రసైగల్ సంగీతం: మదన్ మోహన్ పాటలు: మజరూహ్

రాయల్ హైదరాబాద్ — లిబర్టీ హైదరాబాద్

(TRUPIX) —శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్—

రేపు మధ్యాహ్నం 2-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

సరిక్రొత్త పోకడలతో నిర్మించబడిన సాంఘిక చిత్రం....

రిపబ్లిక్ ప్రొడక్షన్స్ వారి

పెళ్లిసందడి

నటీనటులు: నాగేశ్వరరావు, అంజలి, సరోజ, చలం, గుమ్మడి, రమణారెడ్డి, ఎస్. బాలసరస్వతి

దర్శకత్వం: యోగానంద్

సాగర్ ప్యారడైజ్ హైదరాబాద్ — మార్కండేయ సికిందరాబాద్ — అశోక్ వరంగల్ — నిజామాబాద్

(Trupix) — చమియారిలీజ్ —

ANDHRA JANATHA

Advertisements rates effective from 1st April 1959

Display Advertisements

Casual		Rs. 4/- p. s. c. l.
Contract (100" and above)	–	Rs. 3/- „

Ear Panels

Casual	–	Rs. 12/- per insertion
Contract (52 and above)	–	Rs. 10/- „
Contract Period	–	One Year

For Full Details, Contact Advertisement Manager ANDHRA JANATHA Gandhi Bhavan, Hyderabad-Dn.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము-చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిష్టరైన కంట్రాక్టర్ల, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిచానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3–0 గంటలవరకు హైద్రాబాద్ ప్రధాన కార్యస్థానంగాగల మెదక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును.

అదేరోజు సాయంత్రము 3–30 గంటలవరకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరుగుటకు అనుమతించబడుదురు.

వ. నెం॥	పనుల పేర్లు	కంట్రాక్ట్ పద్ధతి	బయానా ధనం మొత్తం	అగ్రిమెంటు కాండు ప్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండరుపత్రముల ధర అమ్మకం పన్నుతోసహా	టెండరు స్వీకరించు తేదీ	టెండర్ల అమ్మకపు తేదీ
1.	సంగారెడ్డిలో గవర్నమెంటు బేసిక్ ట్రేనింగ్ స్కూలు నిర్మాణము. మెదకు జిల్లా	పూర్తి కంట్రాక్ట్	రూ॥ 4,200-	రూ॥ 4,900-	12 నెలలు	రూ॥ 22-44	27-4-59	15-4-59 నుండి 25-4-59 వరకు
2.	మెదకులో గవర్నమెంటు బేసిక్ ట్రేనింగ్ స్కూలు నిర్మాణము. మెదకు జిల్లా	పూర్తి కంట్రాక్ట్	రూ॥ 4,000-	రూ॥ 4,000-	12 నెలలు	రూ॥ 22-44	27-4-59	15-4-59 నుండి 25-4-59 వరకు

ప్లానులు, స్పెసిఫికేషన్లతో సహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకము పన్నుతో సహా రొక్కంగా చెల్లించి, పైవ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా ఉదయం 11–0 గంటలనుండి సాయంత్రము 5–0 గంటలవరకు పొందవచ్చును.

సం. మహ్మద్ ఉస్మాన్

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.

మెదక్ సర్కిల్, హెడ్‌క్వార్టర్స్, హైద్రాబాద్.